NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com
APTEL 2009/31957
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com
ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి, ఆదివారం, 28-09-2025 సంపుటి : 16 సంచిక : 33, పేజీలు 12 వెల : 4/-
TELANGANA, Editor: GUNTOJU VISHNUMURTHY SUNDAY 28, September 2025 Volume : 16 Issue : 33 PAGES-12 price : 4/-

## కొడంగల్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర

వచ్చే ఎన్నికల్లో రేవంత్ కొడంగల్ పోటీ అనుమానమే.. బిఆర్ఎస్‌లో చేరిన పలువురితో కెటిఆర్

2లో..







# మహోగ్ర మూసీ

## ఉస్మాన్‌సాగర్ 15 గేట్లు ఎత్తడంతో హైదరాబాద్ నగరానికి భారీ వరద

## 6 వంతెనలపై రాకపోకలు బంద్.. 12 కాలనీల మునక

### ఎంజీబీఎస్‌ను ముంచెత్తిన ప్రవాహం

### ఆర్టీసీ ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు

### ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి: సీఎం

**హైదరాబాద్:సెప్టెంబర్27(నీలగిరివార్త):** మూసీ నది మహోగ్రరూపం దాల్చింది. 25 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా గరిష్ఠస్థాయిలో ప్రవహించింది. దీంతో హైదరాబా ద్‌లోని ఎంజీబీఎస్, చాదర్‌ఘాట్, మూసారంబాగ్ పరిసరాల్లో జనజీవనం అస్తవ్యస్తమైంది. మలక్‌పేట్ నియోజకవర్గం పరిధిలో 10 కాలనీలు, అంబర్‌పేట్‌లో రెండు కాలనీలు నీట మునిగాయి. దాదాపు 2వేల ఇళ్లు వరదలో చిక్కుకున్నాయి. ఎంజీబీఎస్ వద్దనున్న కుడి, ఎడమ వంతెనల తోపాటు నార్సింగిలోని మంచిరేవుల కాజ్‌వే, చాదర్‌ఘాట్ లో లెవల్, మూసారంబాగ్, గౌరెల్లి వద్ద వంతెనలపై నుంచి నీరు ప్రవహించడంతో శనివారం రాకపోకలకు అంతరాయం తలెత్తింది. దీంతో హైదరాబాద్ నగరం ట్రాఫిక్ చక్రబంధంలో చిక్కుకుపోయింది. పలు ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. మరోవైపు రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నారాయణపేట జిల్లాలో పెంకుల షెడ్డు కూలి బాలుడు చనిపోగా.. వనపర్తి జిల్లాలో కొట్టుకుపోతున్న వ్యక్తిని పోలీసులు రక్షించి ప్రాణాలను కాపాడారు.

## విజయ్ ప్రచారసభలో తొక్కిసలాట

# 38 మంది మృతి

### మృతుల్లో 16 మంది మహిళలు.. 8 మంది చిన్నారులు

### మరో 50 మందికి పైగా ఆసుపత్రుల్లో..

### తమిళనాట ఘోర విషాదం

తమిళనాడులోని కరూర్‌లో.. సినీ నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ ప్రచారసభ సందర్భంగా ఘోర విషాద ఘటన సంభవించింది. తొక్కిసలాట చోటుచేసుకుని ఎనిమిది మంది చిన్నారులు సహా 38 మంది మరణించారు. వచ్చే ఏడాది తమిళనాడులో జరగనున్న శాసన సభ ఎన్నికలకు సిద్ధమవుతున్న

-మిగతా 2లో

## హైదరాబాద్ కొత్వాల్‌గా

# సజ్జనార్

- ఇంటెలిజెన్స్ చీఫ్‌గా విజయ్‌కుమార్
- శిఖాగోయెల్‌కు విజిలెన్స్ బాధ్యతలు.. ఏసీబీ డీజీగా చారుసిన్హా
- భారీగా ఐపీఎస్‌ల బదిలీలు



సీవీ ఆనంద్ | సజ్జనార్ | విజయ్‌కుమార్



శిఖాగోయల్ | చారుసిన్హా | నాగిరెడ్డి

**హైదరాబాద్,సెప్టెంబర్27నీలగిరివార్త:** తెలంగాణలో సీనియర్ పోలీస్ ఉన్నతాధికారులు సహా పలువురు ఐపీఎస్ అధికారులకు స్థానచలనం కలిగింది. శుక్రవారం నూతన డీజీపీగా బత్తుల శివధర్‌రెడ్డిని నియమించిన అనంతరం అర్ధరాత్రి వరకు ఈ బదిలీలపై కసరత్తు జరిగింది. ఈ క్రమంలో భారీగా బదిలీలు చేస్తూప్రభుత్వం శని వారం ఉత్తర్వులిచ్చింది. శాంతిభద్రతలపరంగా కీలకమైన హైదరాబాద్ నగర కొత్వాల్‌గా ఉన్న సీవీ ఆనంద్‌ను హోంశాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఆ స్థానంలో వి.సి.సజ్జ నార్‌కు బాధ్యతలు అప్పగించింది. ఈ స్థానాన్ని పలువురు ఐపీఎస్‌లు ఆశించినా ప్రభుత్వం సజ్జనార్ వైపే మొగ్గుచూపింది. మరో కీలకమైన ఇంటెలిజెన్స్ చీఫ్ పోస్ట్‌కు 1997 బ్యాచ్ అధికారి విజయ్ కుమార్‌ను ఎంపిక చేసింది. ఇప్పటివరకు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) డీజీగా పనిచేసిన ఆయన వివిధ కీలక కేసుల్ని పర్యవేక్షించారు. ఇప్పటివరకు హోంశాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పని చేసిన రవిగుప్తాకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్‌గా బాధ్యతలు అప్పగించింది. ఈ ఏడాది డిసెంబరులో

-మిగతా 2లో



# కాంగ్రెస్ బాకీ కార్డు

## ఉద్యమానికి భారత రాష్ట్ర సమితి శ్రీకారం

### రేవంత్‌రెడ్డి కటింగ్ మాస్టర్ మాత్రమే

### అప్పుడు రజనీకాంత్.. ఇప్పుడు గజనీకాంత్

### బాకీకార్డులను విడుదల చేసిన కెటిఆర్, హరీష్‌రావు

**హైదరాబాద్,ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త:** మార్పు మార్పు అని ప్రజలని ఏమార్చడం తప్ప కాంగ్రెస్ చేసిందేమి లేదని మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ గ్యారెంటీ- కార్డులను ప్రతి ఇంటికి పంచారని, నేడు బాకీ కార్డులను తాము అదే ఇండ్లకు పంచుతామని పేర్కొన్నారు. ఎన్నికల ముందు రజినీకాంత్ లాగా మాట్లాడి, ఎన్నికల తర్వాత గజినీకాంత్ లాగా రేవంత్ రెడ్డి మారిపోయారని ఎద్దేవా చేశారు. కెటిఆర్ తదితరులతో కలిసి తెలంగాణ భవన్‌లో బాకీ కార్డులు విడుదల సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓట్ల కోసం మీ ఇండ్ల ముందుకు వచ్చే కాంగ్రెస్ నాయకులకు ఈ కార్డు చూపించి ప్రజలు నిలదీయాలని సూచించారు. జయసూర్య రేవంత్ రెడ్డి చీఫ్ మినిస్టర్ కాదు అని, కటింగ్ మాస్టర్ అయ్యారని హరీష్ రావు చురకలంటించారు. బిఆర్ఎస్ ప్రారంభించిన వాటికి సిఎం రేవంత్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేస్తున్నారని దుయ్యబట్టారు. కెసిఆర్ అమలు చేసిన పథకాలకు కటింగ్ చేస్తున్నారని, అయితే రిబ్బన్ కటింగ్ లేదంటే సంక్షేమ పథకాలకు కటింగ్ అవుతుందని ఎద్దేవా చేశారు. ఎంతసేపూ అక్రమ కేసులతో ప్రభుత్వాన్ని నడపలేవని రేవంత్ కు చురకలంటించారు. బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంకలో ప్రజలు తిరగబడ్డరని, రేవంత్ ప్రభుత్వానికి కాలం దగ్గర పడుతుందని హెచ్చరించారు. ప్రజలు తిరగబడే రోజులు వస్తున్నాయని, బాకీ కార్డుతో అప్పుడు ప్రజలు మిమ్మల్ని గల్లా పట్టుకొని అడుగుతారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రశ్నిస్తామన్నారు. తాము ప్రశ్నిస్తే తమపై కేసులు పెడుతున్నారని తెలిపారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు.



రేవంత్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క బాండు పేపర్‌పై సంతకాలు పెట్టి ఎన్నికల హామీలు ఇచ్చారని.. కానీ ఎన్నికల హామీలపై ఇప్పుడెందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ బకాయి కార్డులను ఇంటింటికీ పంచుతామని చెప్పుకొచ్చారు. బాకీ కార్డు చూపించి ప్రజలు కాంగ్రెస్ నేతలను నిలదీయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ప్రభుత్వ ఉద్యోగులు, ఆటో కార్మికులు, వ్యవసాయ కార్మికులు సైతం మోసపోయారని విమర్శించారు. ఆరు గ్యారెంటీ-లపై తెలంగాణ అసెంబ్లీలో చర్చిదామంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పారిపోయారని దెప్పిపొడిచారు. మార్పు మార్పు అంటూ ప్రజలను రేవంత్‌రెడ్డి ఏమార్చారని విమర్శించారు. ఎన్నికల ముందు గల్లీ గల్లీ తిరిగిన గాంధీలు.. ఇప్పుడు ఎక్కడ..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజలు ప్రశ్నిస్తారని గాంధీలు హైదరాబాద్‌కు రాకుండా ముఖం చాటేశారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.



# తెలంగాణను పునర్నిర్మిద్దాం

### ప్రపంచ నగరాలతో పోటీపడేలా తీర్చిదిద్దుదాం

- కొలువుల పండగలో గ్రూప్-1 విజేతలకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం
- తల్లిదండ్రుల్ని నిర్లక్ష్యం చేస్తే వేతనంలో 10% కోత వేసేలా చట్టం తెస్తామని వెల్లడి
- కొందరు కాలం కలిసొచ్చి గెలిచి.. కారణజన్ములుగా వ్యవహరించారని వ్యాఖ్య

**హైదరాబాద్,సెప్టెంబర్27(నీలగిరివార్త):** దేశానికి తెలంగాణ మోడల్‌ను సృష్టించాలని, ప్రపంచంలోని గొప్ప నగరాలతో పోటీపడేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొత్తగా ఎన్నికైన గ్రూప్-1 అధికారులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని, 2047 నాటికి మూడు ట్రిలియన్ ఎకానమీతో పాటు దేశ జీడీపీలో మన భాగస్వామ్యాన్ని 5% నుంచి 10 శాతానికి చేర్చాలని సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో 2011లో గ్రూప్-1 నోటిఫికేషన్ వెలువడితే 2018లో నియామకాలు జరిగాయని, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 19 నెలల్లోనే నియామకాలు పూర్తి చేశామన్నారు. తెలంగాణ భవిత గ్రూప్-1 విజేతల చేతుల్లో ఉందని, నవ్వినవారి ముందు జారిపడేలా చేయకూడ దని హితవు పలికారు. కొలువుల పండగలో భాగంగా హైదరాబా ద్‌లోని శిల్పకళావేదికలో శనివారం గ్రూప్-1 విజేతలకు నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లా డుతూ... "గ్రూప్-1 పరీక్షలకు 4 లక్షల మంది దరఖాస్తు చేసి, 3 లక్షల మంది

-మిగతా 2లో

> “ రాజకీయ నాయకులకు, ప్రభుత్వ ఉద్యోగులకు ఒక పోలిక ఉంటుంది.. వారు కొత్తలో గరం.. గరం... మధ్యలో నరం.. నరం.. చివరకు బేషరం అవుతారని, ఇదే వారి పరిణామక్రమమన్న భావన నెలకొంది. దీన్ని తప్పని నిరూపించే బాధ్యత గ్రూప్-1 విజేతలపై ఉంది. ఉడుకు రక్తాన్ని ప్రదర్శించి తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి.
>
> \- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి




### ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినా పిటిషన్‌లపై విచారణ: హైకోర్టు

- ప్రభుత్వానికి, ఎన్నికల సంఘానికి నోటీసులు
- చట్టం తెచ్చే అధికారాన్ని ఎవరూ ప్రశ్నించజాలరు
- సంక్షేమ చట్టంలో జోక్యం చేసుకోరాదు
- హైకోర్టుకు నివేదించిన ప్రభుత్వం

## ఎసిబికి చిక్కిన మరో అధికారి

### టౌన్ ప్లానింగ్ అధికారి పట్టివేత

**హైదరాబాద్,సెప్టెంబర్27(నీలగిరివార్త):** ప్రభుత్వ అధికారుల తీరు మారడం లేదు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని అడ్డగోలుగా సంపాదిస్తున్నారు. ఏసీబీ అధికారులు ఎన్ని రైడ్లు చేస్తున్నా.. ఎంత మందిని పట్టుకుంటున్నా లంచాలు తీసుకుంటూనే ఉన్నారు. తాజాగా మేడ్చల్ జిల్లా ఎల్లంపేట్ మున్సిపాలిటీలో పురపాలకలో టౌన్ ప్లానింగ్ అధికారి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికాడు. హైదరాబాద్ ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం..ఎల్లంపేట్ పురపాలక సంఘం పరిధిలోని హెచ్‌ఎండీఏ అనుమతి ఉన్న గంగస్థాన్ వెంచర్ నిర్వహకులు తమ పరిధి మేరకు ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టి గేట్లు- ఏర్పాటు- చేశారు. అక్రమంగా ఏర్పాటు- చేసిన గేట్లను కూల్చివేస్తానని

-మిగతా 2లో

# 3 దశల్లో పంచాయతీ ఎన్నికలు!

### 2 దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు

### నిర్వహణ వ్యయం రూ.350 కోట్లు

### రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ




**హైదరాబాద్,సెప్టెంబర్27(నీలగిరి వార్త):** రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను 3 దశల్లో.. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను 2 దశల్లో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఎన్నికల నిర్వ హణకు రూ.350 కోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదించగా ఇందులో రూ.3.08 కోట్లు ఇప్పటికే విడు దలయ్యాయి. రాష్ట్రంలో 1,67, 03,168 మంది గ్రామీణ ఓటర్లు ఎన్నికల్లో

-మిగతా 2లో

# విజయ్ ప్రచారసభలో తొక్కిసలాట

-మొదటి పేజీ తరువాయి

విజయ్ ఈ నెల 13న రాష్ట్రవ్యాప్త ప్రచాం యాత్రను ప్రారంభించారు. శనివారాల్లో మాత్రమే రెండేసి జిల్లాల్లో ప్రచారం చేస్తున్నారు. ఈ శనివారం నామక్కల్‌లో ఉదయం ప్రచారం చేపట్టి సాయంత్రం కరూర్ చేరుకున్నారు. అక్కడి వేలుసామిపురంలో రాత్రి 7.30 గంటలకు విజయ్ ప్రసంగిస్తుండగా ఆయనకు సమీపంగా వచ్చేందుకు పలువురు ప్రయత్నించారు. దీంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. పిల్లలు, మహిళలు, వృద్ధులు అందులో చిక్కుకున్నారు. ఒకరి తర్వాత ఒకరు స్పృహతప్పి పడిపోవడంతో పరిస్థితి గందరగోళంగా మారింది. ఉద్రిక్తత చోటుచేసుకుంది. 8 మంది చిన్నారులు, 16 మంది మహిళలు సహా 38 మంది మరణించినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. పరిస్థితిని అంచనా వేసిన విజయ్ తన ప్రసంగాన్ని నిలిపివేసి తోసుకోవద్దంటూ వారించే ప్రయత్నం చేశారు. అప్పటికే పరిస్థితి చేయి దాటి పోవడంతో సహాయక చర్యలకు ఆదేశించారు. సమీపాన ఉన్న అంబులెన్స్ వద్దకు బాధితులను తీసుకెళ్లడానికి కార్యకర్తలు ప్రయత్నించినా రద్దీ మధ్యలో నుంచి వెళ్లడానికి వెంటనే సాధ్యపడలేదు. బాధితులను పైకెత్తిపట్టుకుని రద్దీలో అతికష్టంపై ముందుకు సాగారు. తర్వాత అంబులెన్స్‌ల్లో సమీపంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు తరలించారు. ఘటనాస్థలికి మరికొన్ని అంబులెన్సులు రావడంతో వాటి ద్వారానూ బాధితులను తీసుకెళ్లారు. అయినప్పటికీ నిమిషాల వ్యవధిలో 38 ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. 50 మందికి పైగా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వారిలో 20 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందనే ఆందోళనలు వ్యక్తమవుతు న్నాయి. కరూర్‌లోని ఆసుపత్రుల వద్ద మృతుల కుటుంబసభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి.

### కరెంటు పోయిందా?

తొక్కిసలాటకు దారితీసిన పరిస్థితులపై భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. విజయ్ ప్రసంగిస్తున్న సమయంలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడిందని కొందరు, తమ అభిమాన నటుడైన విజయ్‌ను దగ్గర నుంచి చూడాలన్న ఆత్రుతతో కొందరు వేదిక వద్దకు దూసుకొచ్చేందుకు యత్నించారని మరికొందరు చెబుతున్నారు.

### విచారణకు ఏకసభ్య కమిషన్..

ఘటన గురించి తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ స్పందించారు. కరూర్ జిల్లా కలెక్టరుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. బాధితుల చికిత్స కోసం ఆసుపత్రులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఘటనాస్థలికి తక్షణం వెళ్లాలంటూ ఆ జిల్లాలో ఉన్న మాజీ మంత్రులు ఎమ్మార్ విజయభాస్కర్, సెంథిల్ బాలాజీలను, పొరుగు జిల్లా తిరుచ్చిలో ఉన్న పాఠశాల విద్యాశాఖ మంత్రి అన్బిల్ మహేశ్‌ను ఆదేశించారు. ఆ మేరకు వారు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలను వేగవంతం చేశారు. ఆరోగ్యశాఖ మంత్రి సుబ్రమణియన్ రాత్రి 9.30 గంటలకు చెన్నై నుంచి రైలు ద్వారా కరూర్ బయలుదేరారు. కరూర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి కలెక్టరు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఆసుపత్రుల్లోని క్షతగాత్రులను ఆదివారం ముఖ్యమంత్రి పరామర్శించనున్నట్లు సమాచారం. మరోవైపు, ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున, తీవ్రంగా గాయపడినవారికి రూ.లక్ష చొప్పున ఆర్థికసాయం చేయనున్నట్లు సీఎం స్టాలిన్ ప్రకటించారు. ఈ ఘటనపై విచారణ జరిపేందుకు మద్రాస్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించారు. ఘటనపై ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సంతాపం ప్రకటించారు.

# కుట్రపూరిత చర్యలతోనే ఎంజిబిఎస్ మునక

## వరద ప్రమాదం ఉన్నా వదలని జంటజలాశయాల నీరు

## పరివాహక ప్రజలను భయానికి గురిచేసేందుకు గేట్లు ఎత్తివేత

### మీడియా సమావేశంలో కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్, సెప్టెంబర్27(నీలగిరివార్త):** సీఎం రేవంత్‌రెడ్డి పథకం ప్రకారమే ఎంజీబీఎస్‌ను ముంచారని భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. మూసీ ప్రాజెక్టు కోసమే సీఎం కిరాతకంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వరద హెచ్చరికలు ఉన్నా జలాశయాల నుంచి నీరు విడుదల చేయలేదని, ఉద్దేశ పూర్వకంగానే జంట జలాశయాల నుంచి నీరు వదల్లేదని ఆక్షేపించారు. మూసీ ప్రాంత వాసులను భయపెట్టేందుకే ఒకేసారి 15 గేట్లు తెరిచారని విమర్శించారు. ఎన్నడూ లేనిది ఇప్పుడే ఎంజీబస్టాండ్ ఎందుకు మునిగిందని కేటీఆర్ ప్రశ్నించారు. ఇకపోతే ఏ వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత బాకీ పడ్డదో.. రేవంత్ సర్కార్‌ను నిలదీసి అడిగేందుకే ఈ బాకీ కార్డులకు రూపకల్పన చేశామని బీఆర్ఎస్ వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్ర స్థాయి నాయకుల నుండి క్షేత్ర స్థాయి నాయకుల వరకు, అందరం రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఈ బాకీ కార్డులను తీసుకెళ్లి ఇస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల చేసిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టి, ప్రజలను చైతన్య పరిచేందుకు ఈ బాకీ కార్డుల ద్వారా వినూత్న నిరసన కార్యక్రమం, ప్రచారం చేపట్టినట్లు– పేర్కొన్నారు. 100 రోజులు కాదు 700 రోజులైనా హామీలు అమలు చేయడం లేదు. వివిధ వర్గాలకు ఎంత బాకీ ఉన్నారో ఇందులో వివరించాం. 8 లక్షల పెండ్లిలు అయ్యాయి.. ఇప్పటి వరకు తులం బంగారం జాడనే లేదు. తొలి కేబినెట్ సమావేశంలోనే దీనిపై హామీ చట్టం తెస్తామన్నారు. కానీ ఆ ఊసే లేదన్నారు కేటీఆర్. అంగ వస్త్రం కోసం పోతే ఉన్న వస్త్రం పోయింది అన్నట్టు పాలన ఉందన్నారు. రైతులకు రైతుబంధు, రుణమాఫీ లేదు. కౌలు రైతులకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు, ఆటో అన్నలకు దాదాపు రూ.24 వేలు, మహిళలకు నెలకు రూ.2500.. పె÷–ల్లైన ఆడబిడ్డలకు తులం బంగారం, వృద్ధులకు నెలకు రూ.4 వేలు, చదువుకునే విద్యార్థినులకు స్కూటీలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందన్నారు. చాలా మందికి గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇవ్వడం లేదు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు.. ఉద్యమకారులకు 250 చ.గజాల స్థలం జాడే లేదు. విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు ఊసే లేదు. ఇలా తెలంగాణలోని 4 కోట్ల మంది ప్రజలకు, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పడిన బాకీని తెలుపుతాం. మా మీద కేసులు పెట్టిన భయపడం అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

# తెలంగాణను పునర్నిర్మిద్దాం

-మొదటి పేజీ తరువాయి

పరీక్ష రాస్తే 562 మంది ఎంపికయ్యారు. ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో చాలామంది అమరులయ్యారు. కానీ, కొందరు భావదారిద్ర్యం, అవగాహన లోపంతో ఆరు దశాబ్దాలపాటు కొట్లాడి సాధించుకున్న రాష్ట్రాన్ని వారి కుటుంబం కోసం అన్నట్లు చూశారు. కాలం కలిసొచ్చి రెండుసార్లు గెలిస్తే... తామే కారణ జన్ములన్నట్లుగా వ్యవహరించారు. భావోద్వేగానికి లోనైన యువత... నమ్మకం, విశ్వాసంతో బాధ్యత అప్పగిస్తే వారికే అన్యాయం చేసి విశ్వాస ఘాతకులుగా, నమ్మక ద్రోహులుగా నిలిచారు. అలాంటి వారంతా కాలగర్భంలో కలిసిపోతారు.

# కొడంగల్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర

## వచ్చే ఎన్నికల్లోరేవంత్ కొడంగల్ పోటీ అనుమానమే.. బిఆర్ఎస్‌లో చేరిన పలువురితో కెటిఆర్





**హైదరాబాద్, సెప్టెంబర్27 (నీలగిరివార్త):** వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కొడంగల్ నుంచి పోటీ చేయరం టూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కొడంగల్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర మొదలవుతుందని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. శనివారం కేటీఆర్ సమక్షంలో కొడంగల్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు.. బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. సొంత నియోజకవర్గ ప్రజలు రేవంత్ రెడ్డిపై రగిలిపోతున్నా రన్నారు. కాంగ్రెస్‌ను బొంద పెట్టడానికి స్థానిక సంస్థల ఎన్నికలు మంచి అవకాశమని వెల్లడిం చారు. కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బీఆర్ఎస్ గెలవాల న్నారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రైతు బంధు పథకాన్ని రేవంత్ బంద్ చేస్తారంటూ కామెంట్స్ చేశారు. రేవంత్ రెడ్డి గురించి అందరి కంటే ఎక్కువ కొడంగల్ ప్రజలకే తెలుసన్నారు. రాజకీ యంగా జన్మనిచ్చిన కొడంగల్ భూముల ను.. తొండలు గుడ్లు పెట్టని భూములంటూ రేవంత్ అవమానించారని మండిపడ్డారు. 'కొడంగల్ రేవంత్ రెడ్డి జాగీరా.. కొడంగల్‌కు రేవంత్ చక్రవర్తి కాదు. కొడంగల్ ప్రజల ఆగ్రహంలో వచ్చే ఎన్నికల్లో రేవంత్, కాంగ్రెస్ పార్టీ కొట్టు–కుపోతుంది. తెలంగాణకు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే.. కొడంగల్‌కు తిరుపతి రెడ్డి ముఖ్యమంత్రి. వార్డు మెంబర్ కూడా కాని తిరుపతి రెడ్డికి.. కలెక్టర్, ఎస్పీ వంగి వంగి దండాలు పెడుతున్నారు. అన్నదమ్ములు జేబులో కత్తెర పెట్టు–కుని తిరుగుతున్నారు. కేసీఆర్ కట్టిన ప్రాజెక్టులకు రేవంత్, తిరుపతి రెడ్డి రిబ్బన్ కట్ చేస్తున్నారు' అంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. కమిషన్ల కోసమే రేవంత్ మూసీ ప్రాజెక్టు చేస్తానంటు–న్నారని మాజీ మంత్రి కేటీ–ఆర్ ఆరోపించారు. రూ.16వేల కోట్లతో అయిపోయే దానికి లక్షా 50 వేల కోట్లు ఎందుకని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి.. ఎలాన్ ప్రకారమే ఎంజీబీఎస్ బస్టాండ్‌ను ముంచారని ఫైర్ అయ్యారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను భయపెట్టేందుకే ఒకేసారి 15 గేట్లు–తెరిచారని అన్నారు. గతంలో ఎన్నడూ లేనిది ఇప్పుడే ఎందుకు ఎంజీబీఎస్ బస్టాండ్ మునిగిందని ప్రశ్నించారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో పొంగులేటి, మెగా కృష్ణారెడ్డికి దోచి పెడుతున్నారని ఆరోపించారు.

# హైదరాబాద్ కొత్వాల్‌గా సజ్జనార్

-మొదటి పేజీ తరువాయి

పదవీ విరమణ పొందనున్న ఆయనను డైరెక్టర్ జనరల్ హోదాలో అక్కడ నియమించింది. 1994 బ్యాచ్‌కు చెందిన శిఖాగోయెల్‌కు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుతం తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో(టీజీసీఎస్‌బీ) డైరెక్టర్‌గా పని చేస్తున్న ఆమె ఈ పోస్టులోనూ పూర్తి అదనపు బాధ్యతల్లో కొనసాగనున్నారు. హోంగార్డుల విభాగం అదనపు డీజీపీగా ఉన్న 1995 బ్యాచ్ ఐపీఎస్ స్వాతిలక్రాకు స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్(ఎస్పీఎఫ్) డీజీగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. తెలంగాణ శాంతిభద్రతల విభాగం అదనపు డీజీపీ మహేశ్ మురళీధర్ భగవత్‌కు అదనపు డీజీపీ(పర్సనల్)గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుతం సీఐడీ చీఫ్‌గా ఉన్న చారుసిన్హాను అవినీతి నిరోధకశాఖ(ఏసీబీ) డైరెక్టర్ జనరల్‌గా పూర్తి అదనపు బాధ్యతల్లో నియమించింది.

# బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు ఆమోదం పొందకుండా .. జీవో ఎలా ఇస్తారు? హైకోర్టు

**హైదరాబాద్, సెప్టెంబర్27(నీలగిరివార్త):** "జనాభా గణాంకాలు సేకరించారు. ఇందు కోసం కమిషన్‌ను ఏర్పాటు చేశారు. బీసీల జనాభా 53 శాతం దాటింది. బీసీలను అభివృద్ధిలోకి తీసుకురా వడంలో భాగంగా వారికి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని నిర్ణయించారు. ఉద్దేశం మంచిదే. అయితే రిజర్వేషన్ల పెంపు ప్రక్రియ చట్టప్రకారం చేపట్టాలి. పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285ఎకు సవరణ తీసుకురాకుండా ఇది సాధ్యం కాదు. బిల్లు గవర్నరు వద్ద పెండింగ్‌లో ఉండగా జీవోను ఎలా తీసుకువ స్తారు? దానిపై స్పష్టత అవసరం. మా ప్రశ్నలు రిజర్వేషన్లను సమర్థించడానికో, వ్యతిరేకించడానికో కాదు. సందేహాల నివృత్తికే. మేం ప్రశ్నలు అడిగినంత మాత్రాన.. అలా నిర్ణయానికి వచ్చామని భావించకం డి" అని హైకోర్టు పేర్కొంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై ప్రభుత్వానికి, ఎన్నికల సంఘానికి న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. విచారణను అక్టోబరు 8వ తేదీకి వాయిదా వేసింది. ఈలోగా ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయినా ఈ పిటిషన్‌లకు విచారణార్హత ఉంటుందని తేల్చి చెప్పింది.

# శక్తివంతమైన వ్యవస్థగా బిఎస్ఎన్ఎల్





**మోడీ దూరదృష్టితో అనేక సంస్కరణలు**

**ఆవిష్కరణలకు ఇది అనుకూల సమయం**

**టెక్నాలజీ ప్రమోషన్‌లో తాను ముందుంటా**

**బీఎస్ఎన్ఎల్ 4జీ సేవల ప్రారంభోత్సవంలో బాబు**

**విజయవాడ, సెప్టెంబర్27(నీలగిరివార్త):** బీఎస్ఎన్ఎల్ శక్తిమంతమైన వ్యవస్థగా మారిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విజయవాడలో నిర్వహించిన బీఎస్ఎన్ఎల్ 4జీ సేవల ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలోనే భారతీయులు శక్తిమంతంగా మారారన్నారు. ప్రధాని మోదీ దూరదృష్టితో అనేక సంస్కరణలు వచ్చాయని చెప్పారు. ప్రధానమంత్రి గ్రీన్ హైడ్రోజన్ తీసుకొస్తే... హైడ్రోజన్ వ్యాలీని అమరావతికి తీసుకొస్తున్నామని తెలిపారు. టెక్నాలజీని ప్రమోట్ చేయడంలో తాను ముందు వరుసలో ఉంటానని వెల్లడించారు. కార్పొరేట్ సర్వీస్, పబ్లిక్ సర్వీస్‌ల్లో 2047 కల్లా ఇండియా నెంబర్ వన్ స్థానంలో ఉంటు–oదని ధీమా వ్యక్తం చేశారు. ఇన్నోవేషన్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో వంద దేశాలకు వ్యాక్సిన్ ఇచ్చిన ఘనత మోదీది అని పేర్కొన్నారు. మనం తయారు చేసిన వస్తువులను విదేశాలు వాడే పరిస్థితి తీసుకొచ్చామని వివరించారు. అద్భుత ఆవిష్కరణలు విరివిగా వస్తున్నాయి.. ఎవరూ ఆపలేరు. 2010లో 4జీ, 2020లో 5జీ వచ్చింది.. 2030లో 6జీ సేవలు వస్తాయి. ప్రతి పదేళ్లకు ఒకసారి నూతన ఆవిష్కరణలు తోడవుతాయి. బీఎస్ఎన్ఎల్ సేవలు మరింత విస్తృతమయ్యాయి. ప్రైవేటు కంపెనీలకు పోటీ ఇచ్చేలా మెరుగైన సేవలందించారు. దేశంలో ప్రధాని క్వాంటమ్ మిషన్ తీసుకొచ్చారు. మొదటి క్వాంటమ్ కంప్యూటింగ్ అమరావతికి జనవరిలో వస్తుంది. సేఫ్టీ, సెక్యూరిటీ–కావాలంటే క్వాంటమ్ కంప్యూటర్ అవసరం. మోదీ నాయకత్వంలో ఒక పద్ధతి ప్రకారం పనిచేస్తున్నాం. బీఎస్ఎన్ఎల్ నుంచి ఇంకా కొత్త ఆవిష్కరణలు రావాలని చంద్రబాబు తెలిపారు. బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ కింద దేశవ్యాప్తంగా 97,500 టవర్లను ఒడిశా రాష్ట్రం జార్సుగుడా నుంచి ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. దీనిపై విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. దేశాన్ని నడిపించే నాయకుడు లేక ఇన్ని రోజులు అవస్థలు పడ్డామని.. దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు ఉన్నారని ప్రధాని మోదీని కొనియాడారు. ఒకప్పుడు లైటింగ్ కాల్ బుక్ చేస్తే వారం రోజులకు వచ్చేదని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. బీఎస్ఎన్ఎల్ ఒక శక్తివంతమైన ఆర్గనైజేషన్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు. ప్రధానమంత్రి దూరదృష్టే విజన్ అని ప్రశంసించారు. ఫోన్ అనేది మల్టీపర్పస్ అయిపోయిందని సీఎం తెలిపారు. వాట్సప్ గవర్నెన్స్‌లో 730 సర్వీసులు ఆన్‌లైన్‌లో లభ్యమవుతున్నాయన్నారు. రాబోయే రోజుల్లో స్మార్ట్ ఫోన్ వల్ల జీవన ప్రమాణాలు ఏ విధంగా పెరిగాయనేది తాను రుజువు చేస్తానని చెప్పారు. ఒక్కసారి 4జీ –టె–క్నాలజీ వచ్చిన తర్వాత ఏది అసాధ్యం కాదని స్పష్టం చేశారు. ప్రతీ పది సంవత్సరాలకు టెక్నాలజీ మారుతూనే ఉంటు–oదన్నారు. ప్రపంచానికి మనం టెక్నాలజీ అందించే రోజు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఎస్ఎన్ఎల్ ఈ దేశానికి దశదిశ నిర్దేశించే పరిస్థితి వచ్చిందని తెలిపారు. బీఎస్ఎన్ఎల్ మెరుగైన సేవలు అందించి ప్రజల మన్ననలను పొందిందని వెల్లడించారు. స్పేస్ సిటీలో టెక్నాలజీస్‌ను ప్రమోట్ చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

# 3 దశల్లో పంచాయతీ ఎన్నికలు!

-మొదటి పేజీ తరువాయి

పాల్గొననున్నారు. ఈ మేరకు ఎన్నికల సంఘం కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది.

**ముఖ్యాంశాలు ఇలా...**

రాష్ట్రంలోని 12,760 గ్రామ పంచాయతీలు, 1,12,534 వార్డులు, 5,763 ఎంపీటీసీలు, 565 జడ్పీటీసీలకు ప్రత్యక్షంగా, 565 మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు (ఎంపీపీలు), 31 జడ్పీ ఛైర్‌పర్సన్ స్థానాలకు పరోక్షంగా ఎన్నికలు జరుగుతాయి. మొత్తం పంచాయతీల్లో వందశాతం ఎస్టీ లున్న పంచాయతీలు 1,248, షెడ్యూల్డ్ ప్రాంతాల్లోనివి 1,289, ఇతర ప్రాంతాల్లోనివి 10,223. రాష్ట్రంలో 11 గుర్తింపు పొందిన పార్టీలు, 31 నమోదు పార్టీలు తమ గుర్తులపై జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పాల్గొంటాయి. గ్రామపంచాయతీ ఎన్నికలు పార్టీ రహితంగా జరుగుతాయి.

**మహిళా ఓటర్లే ఎక్కువ**

తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లోని మొత్తం 1,67,03,168 మంది ఓటర్లలో 85,36,770 మంది మహిళలు, 81,65,894 మంది పురుషులు..

504 మంది ఇతరులు.

**సమస్యాత్మక కేంద్రాలు**

రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కోసం మొత్తం 31,377 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. ఇందులో 8,123 సమస్యాత్మక, 8,113 అతి సున్నిత, 515 అత్యంత సున్నితమైనవి. 1,12,720 పంచాయతీ పోలింగ్ కేంద్రాల్లో 19,774 సమస్యాత్మకం, 21,093 అతి సున్నిత, 2,324 అత్యంత సున్నితమైనవి.

**బ్యాలెట్ బాక్సులు**

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు 37,652, పంచాయతీ ఎన్నికలకు 1,35,264 బ్యాలెట్ బాక్సులు అవసరం కాగా 1,18,547 సిద్ధం చేశారు.

**ఎన్నికల సిబ్బంది**

జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు 651 మంది, ఎంపీటీసీ ఎన్నికలకు 2,337 మంది ఆర్వోలు, 2,340 మంది ఏఆర్వోలు, 39,533 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1,58,725 మంది ఇతర సిబ్బంది పాల్గొంటారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 4,956 మంది ఆర్వో మొదటి దశ, 14,407 మంది ఆర్వో రెండో దశ, 79,798 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1,03,318 మంది ఇతర సిబ్బంది పాల్గొంటారు.

**ఎన్నికల దశలు ఇలా..**

పంచాయతీ ఎన్నికలు మొదటి దశలో 41 మండలాల్లోని 1,098 చోట్ల జరుగుతాయి. ఇక్కడ 9,324 వార్డులున్నాయి. రెండో దశలో 272 మండలాల్లోని 5,910 గ్రామాల్లో నిర్వహిస్తారు. 52,190 వార్డులున్నాయి. మూడో దశలో 252 మండలాల్లోని 5,752 గ్రామాల్లో చేపడతారు. ఇక్కడ 51,020 వార్డులున్నాయి. మొదటి దశలో 290 జడ్పీటీసీలు, 2,977 ఎంపీటీసీలు, రెండో దశలో 275 జడ్పీటీసీలు, 2,786 ఎంపీటీసీల్లో ఎన్నికలు జరుగుతాయి.

# ఎసిబికి చిక్కిన మరో అధికారి

-మొదటి పేజీ తరువాయి

టౌన్ ఎలానింగ్ అధికారి రాధాకృష్ణా రెడ్డి బెదిరించారు. గోడ కూల్చకుండా ఉండడానికి బాధితుడిని రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో వెంచర్ నిర్వహకులు ఒప్పం దం కుదుర్చుకుని వారం రోజుల క్రితం టీ–పీవోకి లక్ష రూపాయల లంచం ఇచ్చారు. మిగతా నాలుగు లక్షల డబ్బుల కోసం బాధితుడు ఏసీబీని సంప్రదించాడు. శనివారం ఇంటి దగ్గ ర డబ్బులు ఇవ్వాలని టౌన్ ప్లానింగ్ అధికారి రాధాకృష్ణ కోరడంతో కొంపల్లిలోని ఆయన ఇంటి దగ్గర బాధితుడి నుంచి రూ.3 లక్షల 50 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎల్లంపేట్ పురపా లక సంఘం కార్యాలయంలో విధులు నిర్వహి స్తున్న రాధాకృష్ణ రెడ్డిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ అందు బాటులో లేకపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కార్యాలయానికి రావాలని కోరినట్లు తెలిపారు. కమిషనర్ ప్రమేయం ఉందా లేదా అనేది పూర్తి విచారణ చేపట్టిన అనంతరం వెల్లడిస్తానని తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి ఆయనను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తామని ఆయన తెలిపారు.

# మరణించిన వారి ఖాతాల క్లెయిమ్

## 15 రోజుల్లోగా పరిష్కారం

## బ్యాంకులకు ఆర్‌బిఐ మార్గదర్శకాలు

**ముంబయి, సెప్టెంబర్27(నీలగిరివార్త):** చనిపోయిన వారి బ్యాంకు ఖాతాలు, లాకర్లకు సంబంధించిన క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిబంధనలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సవరించింది. 15 రోజుల గడువులోగా సెటిల్‌మెంట్ ప్రక్రియ పూర్తవ్వాలని, ఒక వేళ ఆలస్యమైతే నిర్దిష్ట పరిహారాన్ని నామినీలకు ఇవ్వాల్సి ఉంటుందని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. ఆ మేరకు 'రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెటిల్‌మెంట్ ఆఫ్ క్లెయిమ్స్ ఇన్ రెస్పెక్ట్ ఆఫ్ డిసీజ్డ్ కస్టమర్స్ ఆఫ్ బ్యాం క్స్ డైరెక్షన్స్ 2025' కింద సవరించిన నిబంధనలను జారీ చేసింది. వీటిని సాధ్యమైనంత త్వరగా అమలు చేయాలని.. 2026 మార్చి 31 కంటే ఆలస్యం కారాదని తెలిపింది. నామినేషన్ లేదా సర్వైవర్‌షిప్ క్లాజ్‌తో ప్రారంభించిన డిపాజిట్ ఖాతాలకు సంబంధించి, డిపాజిటర్లు మరణించినపుడు నామినీ/సర్వైవర్‌కు వాటిని బదిలీ చేయడం బ్యాంకుల బాధ్యత అని ఆర్‌బీఐ తెలిపింది. నామినీ/సర్వైవర్‌షిప్ క్లాజ్ లేని ఖాతాల విషయంలో క్లెయిముల సెటిల్‌మెంట్‌కు సరళీకృత ప్రక్రియ అవలంబించాలని స్పష్టం చేసింది. నిర్దిష్ట పరిమితికే ఇది వర్తిస్తుందని వివరించింది. ఖాతాలో సహకార బ్యాంకులకు రూ.5 లక్షలు, ఇతర బ్యాంకులకు రూ.15 లక్షలుగా ఈ పరిమితి ఉంది. ఈ పరిమితికి మించి మొత్తం ఉంటే వారసత్వ ధ్రువీకరణ పత్రం లేదా చట్టబద్ధ వారసత్వ ధ్రువపత్రం వంటి అదనపు పత్రాలను కోరవచ్చని తెలిపింది. ఆలస్యమైతే ఇదీ పరిహారం: 15 క్యాలెండర్ దినాల్లో క్లెయిమ్ సెటిల్‌మెంట్ చేయకపోతే.. బ్యాంకు ఖాతా విషయంలో 4శాతం వడ్డీ రేటుకు తక్కువ కాకుండా పరిహారం ఇవ్వాల్సి ఉంటుంది. సేఫ్ డిపాజిట్ లాకర్/కస్టడీలోని వస్తువుల విషయంలో.. ఆలస్యమైన ప్రతి రోజుకూ రూ.5000 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది.

నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
ఆదివారం
28.09.2025


# కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గంప గోవర్ధన్ ఎన్నికల్లో టికెట్ రాక మతిస్థిమితం తప్పి మాట్లాడుతున్నారు అని కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థ ప్రభుత్వమని మాట్లాడి తన పరువు తన పార్టీ పరువు తీసుకుంటున్నారు అలాగే 10 సంవత్సరాల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు, పేదలకు నియోజకవర్గానికి 10 ఇండ్లు కూడా ఇవ్వలేదు , ఫీజు రియంబర్స్మెంట్, యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదు. నోటిఫికేషన్ ఇవ్వాలి పేపర్ లీకులు చేసి సరిపెట్టుకోవాలి అంతే తప్ప ఉద్యోగం మాత్రం ఇచ్చింది లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో 65 వేల ఉద్యోగాలు ఇచ్చింది మరియు పేదలకు సన్న బియ్యం అందిస్తుంది,నియోజకవర్గానికి 3500 పేదలకు ఇంద్రమ్మ ఇండ్లు మంజూరు, రెండు లక్షల రుణమాఫీ చేసింది. అసమర్థ అంటే మీరు అద్దం ముందు నిలబడి చూసుకున్నట్టు ఉంటుంది. ప్రభుత్వంపై విమర్శించే అవకాశం ఇవ్వకుండా పాలన అందిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం. బిఆర్ఎస్ హయాంలో దోపిడి తప్ప అభివృద్ధి జరగలేదు. కుటుంబం మొత్తం రాష్ట్రాన్ని దోచుకుంటే ఎమ్మెల్యేలంతా నియోజకవర్గం దోచుకున్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కనివిని ఎరుగని రీతిలో విజయం సాధిస్తుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పండ్ల రాజు కారంగుల అశోక్ రెడ్డి, ఐరేని సందీప్, గోనే శీను, గుడుగుల శీను, పంపరి లక్ష్మణ్, షేరు, అంజద్, లడ్డు, సత్యం, జమీల్, సర్వర్ తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ రూరల్ ఎస్ ఐ గా భాధ్యతలు స్వీకరించిన చల్లా వెంకట్రాజం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**




రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండల సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ గా ఎస్ఐ వెంకట్రాజం భాధ్యతలు స్వీకరించారు గతం లో రూరల్ ఎస్ఐ గా వున్న అంజయ్య స్థానం లో వెంకట్రాజం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ వేములవాడ రూరల్ మండల ప్రజలు శాంతి భద్రత లకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని, రౌడీ షీటర్లు సస్పెక్ట్స్, ట్రబుల్ మంగర్లు మరియు గ్రామాలలో శాంతి భద్రతల కు విఘాతం కలిగించే వ్యక్తుల పై ప్రత్యేక దృష్టి పెట్టటం జరుగుతుంది అని ఎవరైనా చట్ట పరిది దాటి ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయి అని అనవసరం గా కేసులు చేసుకొని ఇబ్బంది పడొద్దు అని ప్రజల కోసమే పోలీస్ వుంది అని గ్రహించి ప్రజలు శాంతి భద్రతల కు సహకరించాలి అని సూచించారు రూరల్ పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# వేములవాడ లో సద్దుల బతుకమ్మ ఘనంగా సంబురాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



7 రోజుల్లో నే వేములవాడ తో శాత్రజుపల్లి వట్టెంలా అనుపురం గ్రామలలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ వట్టెంలలో సద్దుల బతుకమ్మ అంగరంగ వైభవంగా ప్రారంభమైంది మహిళలు భక్తిశ్రద్ధలతో రంగురంగుల పూలను సేకరించి బతుకమ్మలను పేర్చారు ప్రధాన కూడలిలో బతుకమ్మలను చేర్చి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ చిన్న పెద్ద ఉత్సాహంగా ఆడి పాడారు అనంతరం చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేసి వాయినం ఇచ్చిపుచ్చుకున్నారు

# మండలంలో నలువైపులా వ్యాపించిన ఇంద్ర కిరణాలు

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**

టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది అసలు కాంగ్రెస్ పార్టీ ఊసే లేదు తెలంగాణ భగీరథుడు బిరుదు పొందిన కేసీఆర్ కి గురువైనటువంటి కెప్టెన్ లక్ష్మీకాంతరావు తనయుడు హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ ఎల్కతుర్తిలో టిఆర్ఎస్ పార్టీ నుండి అన్ని గ్రామాల ఎంపీటీసీలను గెలిపించుకోవడానికి స్వయంగా తానే మద్యం డబ్బులు పంచుతూ తిరిగిన సందర్భం అది అయినా పట్టుదలతో కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా ఎల్కతుర్తి మండలం లోని బావుపేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీటీసీగా గెలిచి తన ప్రస్థానాన్ని చాటాడు తన భావుపేట్ గ్రామానికి ఏ విషయంలోనైనా అభివృద్ధిలో తన వంతు సహాయం చేశాడు అట్లాగే తన ఎంపీటీసీ పదవి కాలం పూర్తికాగానే ఎల్కతుర్తి మండలంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పదవి బాధ్యతను తీసుకున్నాడు అసలు కాంగ్రెస్ ఊసే లేని ఎల్కతుర్తి మండలంలో ఊరురా గ్రామ సభలు నిర్వహించి కమిటీలను ఏర్పాటు చేసి ఎన్ని సంవత్సరాల నుండో కాంగ్రెస్ జెండాను మోస్తున్న సీనియర్ నాయకులను వారి యొక్క ఆచూకీ తెలుసుకొని వారి దగ్గరికి వెళ్లి ఆశీర్వాదం తీసుకుని వారి సూచనలు సలహాలతో జిల్లా పార్టీ నాయకుల ఆదేశాల మేరకు గ్రామ కమిటీలు నిర్వహించి ఈరోజు కాంగ్రెస్ పార్టీని మండలంలోని ఒక శక్తిగా మలిచి కాంగ్రెస్ పార్టీకి మండలంలో ఎవరు ప్రత్యర్థులు లేకుండా ఎదురులేని పార్టీగా మండలంలో కాంగ్రెస్ పార్టీని ముందుండి నడిపిస్తున్నాడు నాడు హుస్నాబాద్ నుండి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందిన విజయంలో ఎల్కతుర్తి కాంగ్రెస్ మండల దళపతి ఇంద్రసేనారెడ్డి చాలా ముఖ్యమైన పాత్ర పోషించారు మండలంలోని ప్రతి గ్రామంలో నిరుపేదలకు బియ్యాన్ని పంపిణీ చేస్తున్నాడు దేవతలను కాపాడేటువంటి పై లోకంలో ఆ ఇంద్రుడు ఉంటాడు లేదో తెలియదు కానీ ఇక్కడ మాత్రం మండలంలో పేద ప్రజల అండగా వారి సమస్యలు తీర్చడానికి ఈ ఇంద్రుడు తన కుటుంబాన్ని సైతం పక్కనపెట్టి 24 గంటలు కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తున్నాడు అందుకే పొన్నం ప్రభాకర్ గౌడ్ గెలిచి మంత్రి అయినా తదుపరి ఎల్కతుర్తి మండలాన్ని సుందరీకరణ పేరుతో మండలాన్ని అభివృద్ధి చేయడమే ధ్యేయంగా కంకణం కట్టుకున్నారు ఎల్కతుర్తి మండలంలో మంత్రికి నమ్మిన బంటుగా గుర్తింపు తెచ్చుకున్నాడు మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న సమస్యలను తెలుసుకుని మండలంలోని గ్రామాల సమస్యలకు పరిష్కారం చూపించే విధంగా మరియు గ్రామాల అభివృద్ధి కోసం మంత్రి పొన్నాం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లి విన్నవిస్తున్నాడు

- కాంగ్రెస్ పార్టీ ఊసే లేని కష్టాకాలంలో బావుపేట నుండి ఎంపీటీసీగా గెలిచిన ప్రస్థానం
- బావుపేట గ్రామ అభివృద్ధిలో తన పాత్ర కీలకం
- ఎంపీటీసీగా పదవి కాలం ముగిసిన అనంతరం తీసుకున్న మండల అధ్యక్షుడిగా పార్టీ బాధ్యత
- నిరుపేదలకు బియ్యం పంపిణీ
- సూచనలు సలహాల కోసం గ్రామ గ్రామాన ఉన్న సీనియర్ నాయకులతో భేటీ
- మండలంలో మంత్రి కి నమ్మిన బంటు
- ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి



# కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

స్వరాష్ట్ర సాధనలో అలుపెరగని కృషి చేసిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ.

జిల్లా ఎస్పి శ్రీ యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**






కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధుడు, తొలి మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర కొండా లక్ష్మణ్ బాపూజీ గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ మహనీయులు అని, మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఇంటిని, ఆస్తులను సైతం దానం చేసి, స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఐదు దశాబ్దాలపాటు అలుపెరగని కృషి చేసిన దేశసేవకు అంకితమైన వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఆలోచనలు, త్యాగం, ప్రజాసేవకు అంకితభావం అందరికీ ఆదర్శమని, యువత ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలి, సమాజానికి ఉపయోగపడే మార్గంలో నడవాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ టి. శ్రీధర్, ఆర్ఐ లు నవీన్, కృష్ణ, డిపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది మరియు ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరవ రోజు లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణ

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త...**



అస్మత్ గురువరేణ్యులు వే.మూ,బ్ర.శ్రీ గంగవరం విజయాంజనేయ శర్మ గురుదంపతుల ఆశీస్సులతోతెలంగాణ కాణిపాక వరసిద్ధి వినాయకుడిగా భక్తులందరిచేత కొలువబడుతున్న కామారెడ్డి పట్టణము పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ(శివపురము)లో గల శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రములో కొలువుదీరిన అమ్మలగన్నమాయమ్మ ముగురమ్మల మూలపుటమ్మ శ్రీ మహాకాళీ శ్రీ మహాలక్ష్మీ స్వరూపిణీ శ్రీ భవానీ (భువనేశ్వరి) అమ్మవారి శరన్నవరాత్రఉత్సవములను పురస్కరించుకొని ఈ రోజు భవానీ అమ్మవారు లలిత త్రిపుర సుందరి దేవి స్వరూపములో అలంకృతురాలైన్నారు. కూష్మాండా మహాదేవిగా పూజలందుకొని భక్తులను అనుగ్రహిస్తున్న జగన్మాతను దర్శించి అనుగ్రహాశీస్సులు పొందారు. మహిళలు పూజకార్యక్రమంనిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలనుస్వీకరించారు. భక్తులతో దేవాలయం సందడిగా మారింది. (ప్రధాన అర్చకులు)యజ్ఞం సంపత్కుమార శర్మఆలయ కమిటి :.సుతారి అంజయ్య (అధ్యక్షులు) బొంబోతుల రవీందర్ గౌడ్ (ప్రధాన కార్యదర్శి)బెల్దె విశ్వనాథం (కోశాధికారి) కార్యవర్గ సభ్యులుశ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రము,పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ(శివపురము),మరియు పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీవాసులు కామారెడ్డి పట్టణ భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**





శనివారం జిల్లా కేంద్రంలోని సి.ఎస్.ఐ చర్చి ఎదురుగా గల కొండ లక్మణ్ బాపూజీ విగ్రహం వద్ద బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొండ లక్మణ్ బాపూజీ జయంతి ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ కొండ లక్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొండ లక్మణ్ బాపూజీ నిజాం నిరంకుశ విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించిన మహనీయ నేత అని అన్నారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించారని అని ముఖ్య భూమిక పోషించారని అన్నారు. ఆయన చూపిన పోరాటపటిమ నేటితరానికి ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్, సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్, బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, రాజయ్య, నాగరాజు, ఆజాద్, వినోద్, పవన్, జీవన్, శాంతయ్య, నరేష్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు వెంకటరెడ్డి, కార్యదర్శి నాగరాజు, బీసీ సంఘం నాయకులు, పద్మశాలి సంఘం నాయకులు షేర్ల రాములు, లక్ష్మి నర్సింలు, చాట్ల రాజేశ్వర్, సబ్బాని హరి, అవధూత నరేందర్ జిల్లా అధికారులు మరియు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు .

# వేములవాడ లో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి వారి వెంట ప్రతాప రామకృష్ణ పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు వెల్ది రాధిక రేగుల మల్లికార్జున్ సంటి మహేష్ కటకం శ్రీనివాస్ గుంటి కనకయ్య సత్యం తదితరులు పాల్గొన్నారు



నీలగిరివార్త
సంపాదకీయం

# మూసీ విశ్వరూపం!

ఈ నగరానికి ఏమయ్యింది...ఎందుకిలా వణుకుతోంది. హైదరాబాద్ పరిస్థితి ఇంత దారుణంగా తయారు కావడానికి కారణం ఎవరు. మూసీ ఉప్పొంగడంతో కాలనీలు అన్నీ నీట మునిగాయి. మూసీ పరివాహకం ఉప్పొంగి ప్రవహిస్తోంది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ వద్ద మూసీ ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. మూసీలో నీటి ప్రవాహం కొనసాగుతుండటంతో ఎంజీబీఎస్ ప్రాంగణంలోకి భారీగా వరద చేరింది. బస్టాండ్ పరిసర ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. దీంతో ఇక్కడి నుంచి బస్సుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. శుక్రవారం కురిసిన వర్షానికి ముసారాంబాగ్, చాదర్‌ఘాట్ వంతెనలపై నుంచి మూసీ ఉప్పొంగి ప్రవహిస్తోంది. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. ఇకపోతే నిరంతరాయంగా మూసీ ప్రవహిస్తే హైదరాబాద్‌కు కళ వస్తుంది. నగరం మధ్యలో నది ప్రవహిస్తే ఎంత సుందరంగా ఉంటుందో ఇప్పుడు కళ్లకు కనిపిస్తోంది. వరుసగా కొన్నిరోజుల నుంచి కురుస్తున్న వానల కారణంగా మూసీ ఉప్పొంగుతోంది. ఇప్పుడే హైడ్రా ఎందుకన్న చర్చ జరగాలి. మూసీ ప్రక్షాళన ఎందుకన్న చర్చ జరగాలి.ఎక్కడిక్కడ ఆక్రమణల కారణంగా హైదరాబాద్‌లో నాలాలు ఉప్పొంగు తున్నాయి. హైదరాబాద్ రోడ్లు వాగులను తలపిస్తున్నాయి. ఇప్పుడు మూసీ ఉధృతితో చుట్టుపక్కల ఆక్రమణలు కొట్టుకు పోయాయి. హైడ్రా దాడులతో అనేక మంచి పనులు జరిగాయి. ఆక్రమణల చెరవీడుతోంది. బతుకమ్మకుంట కొంతయినా కళ సంతరించుకుంది. నాలాలపై ఆక్రమణలు తొలగించి డ్రైనేజీ వ్యవస్థను బాగుచేయాల్సి ఉంది. హైడ్రా ఎంతగా దూకుడు ప్రదర్శిస్తే ప్రభుత్వంపై అంతగా వ్యతిరేకత వస్తుందన్న భావనలో బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఉన్నాయి. అందుకే పేదలకు మద్దతుగా మాట్లాడుతున్నాయి. అగ్గి రాజేసేలా మాట్లాడుతున్నాయి. ఎక్కడ లేని మొసలి కన్నీరు కారుస్తున్నాయి. ప్రజలు తిరుగుబాటు చేయాలని కోరుకుంటున్నాయి. ఆక్రమణలు కూల్చాల్సిందే అని ఆనాడు కెసిఆర్ గట్టిగానే అన్నారు. దీనికి సమాధానం చెప్పాలని మరోవైపు కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. మొత్తంగా ఎవరికి వారు రాజకీయ కోణంలో తమకు లాభమా కాదా అనన ధోరణిలో మాట్లాడుతున్నారు. హైదరాబాద్‌లో దశాబ్దాలుగా మూసీ ఆక్రమణలు జరిగాయి. ఓ నది కాస్తా.. చిన్న మురికి కాలువగా మారిపోయింది. ఇప్పుడు అది ఎలా ఉండేదో తాజా వరదలతో స్పష్టంగా తెలుస్తోంది. మూసీ ప్రవాహంతో అందులో ఉన్న వారు బయటకు రాక తప్పలేదు. అక్కడి నిర్వాసితులకు నష్టపరిహారం...పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించారు. అయినా అక్కడ కూల్చివేతల వల్ల జరిగే నెగెటివ్ ప్రచారం అంతా ఇంతా కాదు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. అయితే అందరికన్నా బిఆర్ఎస్ రాజకీయ లబ్ది పొందేలా చూస్తున్నది. వివిధ అంశాలపై ఎదురుదాడి చేయడం ద్వారా తమపై వచ్చిన అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. హైడ్రాతో రేవంత్‌రెడ్డికి చెడ్డపేరు వస్తుందని, అది తమకు కలిసి వస్తుందని భావిస్తోంది. అందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఇప్పుడు విపక్ష బీఆర్ఎస్ ఏకపక్ష దాడి చేస్తోంది. కూల్చివేతల కారణంగా ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే స్థాయికి వచ్చారని అంటున్నారు. అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ విషయంలో ఏ మాత్రం తగ్గడం లేదు. తదుపరి మూసీ పరివాహక ప్రాంతాన్ని టార్గెట్ గా పెట్టుకుంది. అయితే చాలా కాలంగా మూసీని ఆక్రమించుకుని ఉంటున్నారు కాబట్టి వరదలు వస్తే ఏమిటో ఇప్పుడు తెలిసి వస్తోంది. విపక్షాలు రాజకీయం చేయకుండా మూసీ ప్రవాహాలను చూడాలి. మూసారాం బాగ్ బ్రిడ్జి మూసేసారు. చాదర్‌ఘాట్ బ్రిడ్జి మూసేసారు. మూసీ ఉప్పొంగడంతో పలుచోట్ల రాకపోకలునిలిచి పోయాయి. అందుకే హైడ్రా తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న కార్యక్రమాల వల్ల ఉపయోగం ఏమిటో ప్రజలకు ఖచ్చితంగా తెలుసని ధీమాగా ఉన్నారు. నిజంగా మూసీ పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి.. అనుకున్న విధంగా ప్రాజెక్టును పట్టాలెక్కిస్తే.. రివర్ సిటీగా హైదరాబాద్ మారిపోతుంది. బ్యూటిఫుల్ లుక్ వస్తుంది. చెరువులు, నాలాల ఆక్రమణలు లేకపోతే.. ఎంత వర్షం పడినా ముంపు ఉండదు. ఐదేళ్ల కిందట హైదరాబాద్‌లో అతి భారీ వర్షం కురిసింది. ఎంత అంటే.. ఎప్పుడూ నీళ్లు చూడని రోడ్లు కూడా నదుల్లా పారాయి. పదుల సంఖ్యలో జనం కొట్టుకుపోయారు. హైదరాబాద్‌లోని సగం ఇళ్లు నీట మునిగాయి. అంత వరద వందేళ్లలో రాలేదని అప్పటి ప్రభుత్వం చెప్పింది. నాలాలు కబ్జాకు గురయ్యాయని.. చెరువుల్ని కబ్జా చేశారని అన్నింటినీ క్లియర్ చేసి..మరోసారి అలాంటి పరిస్థితి రాకుండా చూస్తామని ప్రకటించారు. ఇప్పుడు అంతకుమించి వర్షం పడింది. మూసీ గర్జిస్తోంది. హైదరాబాద్ అంతటా రోడ్లు వాగుల్లా మారుతున్నాయి. గతేడాది వరదల కారణంగా ఖమ్మం, విజయవాడ ప్రజలు ఎంతగా నష్టపోయారో చూశాం. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూసుకోవాలి. ఖచ్చితంగా చెరువుల్ని.. నాలాల్ని.. కాపాడుకోవాలని ప్రజలు కూడా కోరుకుంటున్నారు. దీని వల్ల ప్రభుత్వానికి మద్దతు లభిస్తోంది. మూసీ విషయంలో నిరుపేదలకు ప్రత్యామ్నాయం చూపించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయింది కాబట్టి.. అక్కడా వ్యతిరేకత రాదని.. వచ్చినా మిగతా ప్రజల మద్దతు ఎక్కువ ఉంటుందని భావిస్తున్నారు. ఈ వరదలతో అయినా మూసీ ఆక్రమణదారులు కళ్లు తెరవాలి. మూసీని వదిలి బయటకు రావాలి.

# ఎంజిబిఎస్ నుంచి బస్సుల నిలిపివేత

## ఉప్పల్, జెబిఎస్, ఆరాంఘర నుంచి సర్వీసులు

## ఎక్స్ వేదికగా ఎండి సజ్జన్నార్ వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబర్27నీలగిరి వార్త

మూసీ నదికి భారీ వరద కారణంగా ఎంజీబీఎస్ ప్రాంగణంలోకి వరద నీరు చేరింది. దీంతో ఇక్కడి నుంచి బస్సుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈక్రమంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ 'ఎక్స్' వేదికగా ప్రయాణికులకు సూచనలిచ్చారు. ప్రయాణికులు ఎంజీబీస్‌కు రావొద్దని పేర్కొన్నారు. ఎంబీజీఎస్ నుంచి బయలు దేరే బస్సులను హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల నుంచి సంస్థ నడుపుతోంది. ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ వైపునకు వెళ్లే సర్వీసులు జేబీఎస్ నుంచి నడుస్తున్నాయి. వరంగల్, హనుమకొండ వైపునకు వెళ్లేవి ఉప్పల్ క్రాస్ రోడ్స్ నుంచి వెళ్తున్నాయి. సూర్యాపేట, నల్గొండ, విజయవాడ వైపునకు బస్సులు ఎల్బీనగర్ నుంచి నడుస్తున్నాయి. మహబూబ్‌నగర్, కర్నూలు, బెంగళూరు వైపునకు వెళ్లే సర్వీసులు ఆరాంఘర్ నుంచి వెళ్తున్నాయని అన్నారు. పొరపాటు-న ఎంజీబీఎస్‌కు ఎవరైనా ప్రయాణికులు వచ్చినా వారిని తరలించేందుకు అవసరమైనన్నీ లోకల్ బస్సులు అందుబాటులో ఉంచాం. వారిని ఆయా బోర్డింగ్ ప్రాంతాలకు లోకల్ బస్సుల్లో తరలించేందుకు సిద్ధంగా ఉన్నాం. వర్షాలు, వరద తగ్గుముఖం పట్టేవరకు ఎంజీబీఎస్‌కు ఎవరూ రావొద్దని విజ్ఞప్తి అని తెలిపారు. చాదర్‌ఘాట్, చంచల్‌గూడ, జియాగూడ, నార్సింగి, బండ్లగూడ జాగీరు వద్ద మూసీ ఉధృతి కొనసాగు తోంది. భారీ వర్షాలతో నగరంలో అధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. జంట జలాశయాల నుంచి మూసీకి నీటిని వదలడంతో నది పొడవునా భయాందోళనలు నెలకొన్నాయి. వరద నీటితో ముసారాంబాగ్, చాదర్‌ఘాట్ బ్రిడ్జీలపై వరద ఉద్ధృతంగా ప్రవహించింది. ముసారాంబాగ్ నూతన పైవంతెన నిర్మాణ సామగ్రి కొట్టుకుపోయింది. స్లాబు వేయడం కోసం ఏర్పాటు- చేసిన ఇనుమ దిమ్మెలు, వాటి కింద వేసిన పునాదులను వరద ప్రవాహం ఊడ్చేసింది. నదికి ఇరువైపులా పలు కాలనీలు నీట మునిగాయి. అధికారులు వందలాది మందిని సమీపంలోని పునరావాస కేంద్రాలకు తరలించి ఆహారం అందించారు. మూసానగర్, శంకర్‌నగర్ బస్తీల్లోని పలు కుటుంబాలు ఇళ్లను ఖాళీ చేయకపోవడంతో పోలీసులు బల వంతంగా వారిని బయటకు తీసుకెళ్లారు. ఈ రెండు వంతెనలపై వాహనాల రాకపోకలు పోలీసులు నిలిపేశారు. మూసారాంబాగ్ నుంచి అంబర్‌పేట వైపు వచ్చే అన్ని వాహనాలను భారత్ పెట్రోల్ పంప్ వద్ద నుంచి గోల్నాక కొత్త వంతెన వైపు మళ్లించారు. ట్రాఫిక్ హెల్ప్ లైన్ 90102 03626కి కాల్ చేయాలని హైదరాబాద్ సిటీ- సంయుక్త పోలీసు కమిషనర్(ట్రాఫిక్) జోయల్ డెవిస్ శుక్రవారం రాత్రి తెలిపారు. రాజధానిలో గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం రాత్రి వరకు వరుణుడు తెరపినివ్వలేదు. ఎడతెగని వానతో నగరమంతా బురదమయమైంది. రహదారులపై వరద ప్రవాహం అలాగే కొనసాగింది. కూడళ్లు, లోతట్టు- ప్రాంతాల్లో నీరు నిలిచింది. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి 9గంటల వరకు చాంద్రాయణగుట్టలో 6.1సెం.మీ గరిష్ఠ వర్షపాతం నమోదైంది.

# తెలంగాణ పెట్టుబడులకు గమ్యస్థానం

## -ఎన్నో పర్యాకట కేంద్రాలు ఉన్నాయి-శాంతిభద్రతల విషయంలోనూ ముందున్నాం

## -ప్రపంచ నగరాలతో పోటీపడుతున్న హైదరాబాద్-టూరిజం కంక్లేవ్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,సెప్టెంబర్27నీలగిరి వార్త

తెలంగాణలో నూతన టూరిజం పాలసీ తీసుకొచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో రక్షణ, శాంతిభద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. శాంతిభద్రతల విషయంలో దేశంలోనే హైదరాబాద్‌కు మొదటి స్థానంలో ఉందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచ ప్రఖ్యాత నగరాలతో హైదరాబాద్ పోటీ- పడుతోంది. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టండి.. మీకు అండగా ఉండటంతో పాటు-, లాభాలను అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం అన్నారు.హైదరాబాద్ శిల్పారామంలో ఏర్పాటు చేసిన వరల్డ్ టూరిజం డే మొదటి కాంక్లేవ్‌లో సీఎం పాల్గొని ప్రసంగించారు. 'గోల్కొండ, రామోజీ ఫిల్మ్‌సిటీ- వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలు హైదరాబాద్‌లో ఉన్నాయి. ఎకో, మెడికల్, హెల్త్ -టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించాం. హైదరాబాద్ ఓల్డ్ సిటీ- కాదు.. ఒరిజినల్ సిటీ-. ఆపరేషన్ సిందూర్ సమయం లోనూ.. హైదరాబాద్‌లో ప్రపంచ సుందరీమణుల పోటీలు నిర్వహించి.. ఇది అత్యంత సురక్షితమైన నగరమని నిరూపించామన్నారు. తెలంగాణలో పెట్టు-బడులకు ఎలాంటి ఢోకా లేదన్నారు. పెట్టుబడులకు హైదరాబాద్ అత్యంత అనుకూలమైన నగరం అని అన్నారు. పౌరులకు అత్యుత్తమ భద్రత కల్పిస్తున్నామని సిఎం రేవంత్ చెప్పారు. పదేండ్లు టూరిజానికి పాలసీ లేదన్న సీఎం రేవంత్.. కాంగ్రెస్ వచ్చాక సమగ్ర పాలసీ తెచ్చామన్నారు. ఏ రాష్ట్రానికి లేని టూరిజం స్పాట్లు- తెలంగాణకు ఉన్నాయన్నారు. ఎకో,హెల్త్, మెడికల్ టూరిజాన్ని ప్రోత్సహించాని నిర్ణయించామని తెలిపారు. తెలంగాణలో పెట్టు-బడులు పెడితే.. భద్రత కల్పించే బాధ్యత తమదేనన్నారు. టెంపుల్ టూరిజాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు . హైదరాబాద్ లో రక్షణ శాంతిభద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. హైదరాబాద్ లో 15 వేలకోట్ల పెట్టు-బడులు అభినందనీయమని.. టూరిజం మినిస్టర్ జూపల్లిని అభినందిస్తున్నానని సీఎం రేవంత్ చెప్పారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ అద్భుతమైన రాష్ట్రం. రెండు జీవనదుల మధ్య ఉన్న దక్కన్ పీఠభూమి. గలగలపారే జీవనదులు, ఎత్తైన కొండలు, ప్రకృతి రమణీయ సుందర దృశ్యాలతో కూడిన అటవీ ప్రాంతం. పర్యాటకులకు తెలంగాణ పరిసర ప్రాంతాలు స్వర్గసీమ లాంటివి. పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షిస్తున్న రాష్ట్రమిది. గత పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన భారత రాష్ట్రసమితి టూరిజంపై దృష్టి సారించకుండా, ఈ రాష్ట్ర ఔన్నత్యాన్ని ప్రపంచపటం మీదకు తీసుకెళ్లకుండా, పర్యాటకులను ఆకర్షించకుండా గాలికి వదిలేసిందని భట్టి విక్రమార్క విమర్శించారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలంగాణ సాధనకు బాటలు వేసిన కొండాలక్ష్మణ్

## జయంతి వేడుకల్లో మంత్రి తుమ్మల

హైదరాబాద్,సెప్టెంబర్ 27నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర సాధనకు బాటలు వేసిన పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. శనివారం రవీంద్రభారతిలో జరిగిన కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ దేశ స్వాతంత్ర్య పోరాటంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని త్యజించిన మహానీయుడని కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఒక గొప్ప నాయకుడని, ఆయన తన జీవితాన్ని ప్రజల సేవకే అంకితం చేశారన్నారు. గాంధీజీ సిద్ధాంతాలను ఆచరించి, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి అని మంత్రి పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలకు అనుగుణంగా సీఎం రేవంత్ రెడ్డి పాలనసాగిస్తున్నారని, కొండా లక్ష్మణ్ గురించి భవిష్యత్తు తరాలకు తెలిసేలా హార్టికల్చర్ యూనివర్సిటీ-కి, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్ లూమ్ టెక్నాలజీ కి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టామని మంత్రి తుమ్మల తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా చేనేత కార్మికుల రుణమాఫీ చేశామని చేనేత రంగాన్ని ప్రోత్సహించటానికి సీఎం రేవంత్ రెడ్డి చొరవతో బతుకమ్మ చీరల వర్క్ ఆర్డర్ తో చేనేత కార్మికులు నిలదొక్కుకునేలా ప్రజా ప్రభుత్వం చేనేత రంగానికి అండగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కళాకారులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్లపై జివో-హైకోర్టులో విచారణ

హైదరాబాద్,సెప్టెంబర్ 27నీలగిరి వార్త

బీసీ రిజర్వేషన్ జీవో పై దాఖలైన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు శనివారం విచారణ జరిగింది. పిటిషనర్ తరపున న్యాయవాది మయూర్ రెడ్డి వాదనలు వినిపించారు . అయితే, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం తరుపున వర్చువల్‌గా అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సెక్షన్ 286 కింద 50శాతం మించరాదని పిటిషనర్స్ వాదించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులు కూడా ఉన్నాయని న్యాయవాది మయూర్ రెడ్డి గుర్తుచేశారు. కాగా, అసెంబ్లీలో బీసీ బిల్ కోసం తీర్మానం చేశామని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి తెలిపారు. గవర్నర్ దగ్గర బిల్ పెండింగ్‌లో ఉందని చెప్పుకొచ్చారు. అసెంబ్లీ తీర్మానం ఫైనల్ చేసిందని.. అసెంబ్లీకి ఆ అధికారం ఉందని ఏజీ ఉద్ఘాటించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జరపాలని ప్రభుత్వం చూస్తుందని తెలిపారు. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి అవసరం లేదని ఏజీ స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఏజీకి 15 నిమిషాలు సమయం ఇచ్చింది హైకోర్టు. ప్రభుత్వం నిర్ణయం చెప్పాలని ఆదేశించింది. అక్టోబర్ 8వ తేదీ వరకు ఎన్నికలు నోటిఫికేషన్ ఇచ్చిన మెరిట్ ప్రకారం కేసు విచారిస్తామని హైకోర్టు స్పష్టం చేసింది.

# బలహీనవర్గాల నోటికాడి ముద్ద లాగవద్దు

## బిసిలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు అడ్డుకోవద్దు

## మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి

హైదరాబాద్,సెప్టెంబర్ 27నీలగిరి వార్త



బలహీనవర్గాల నోటికాడి ముద్ద లాగవద్దని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు బలహీనవర్గాల నోటికాడి ముద్ద లాగవద్దని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న తమ సంకల్పానికి ఎవరూ అడ్డుపడ వద్దని ఆయన కోరారు. పది శాతం ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు ఎవరూ వ్యతిరేకించ లేదని ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ గుర్తు చేశారు. బిసిలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా రాజ్యాంగబద్ధంగా వచ్చిన ఎస్‌సి, ఎస్‌టిల రిజర్వేషన్లకు ఎటు-వంటి నష్టం జరగదని అన్నారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుల సర్వే నిర్వహించిందని ఆయన తెలిపారు. కుల గణన సర్వే ఆధారంగా ఎవరెంత ఉన్నారో తెలుసుకుని రిజర్వేషన్లు అమలు చేయడానికి సబ్ కమిటీ- వేసి నలభై రెండు శాతం రిజర్వేషన్లు పెంచుతూ మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నదని, ఆ తర్వాత అసెంబ్లీ, కౌన్సిల్‌లో చర్చించి అన్ని పార్టీల మద్దతు కూడగట్టామని అన్నారు. దానిని గవర్నర్‌కు పంపించడం జరిగిందని, గవర్నర్ దానిని రాష్ట్రపతికి పంపించడం జరిగిందని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రం ఆమోదించిన బిల్లులు మూడు నెలల పాటు- పెండింగ్‌లో ఉంటే ఆ తర్వాత వాటిని చట్టాలుగా అమలు చేసుకోవడానికి వీలు కల్పిస్తూ సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమిళనాడులో అరవై శాతానికి పైగా రిజర్వేషన్లు అమలవుతున్నాయని ఆయన తెలిపారు. చట్టాలు, న్యాయాల పట్ల తమకు గౌరవం ఉందన్నారు. బిసిలకు ప్రభుత్వం అండగా ఉందని ఆయన భరోసా ఇచ్చారు.

# భారీ వర్షాలతో నష్టపోయిన రైతులకు పంట నష్టం కింద ఎకరానికి రూపాయలు 25వేలు పంట నష్టపరిహారం చెల్లించాలి

## - వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మాజీ జిల్లా అధ్యక్షులు మెతుకు ఆనంద్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

భారీ వర్షాల కారణంగా మర్పల్లి మండలం రావులపల్లి గ్రామంలో.. దెబ్బతిన్న పంటలు, రోడ్లు, కల్వర్టులను పరిశీలించిన వికారాబాద్ జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్. మర్పల్లి మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి తో కలిసి గ్రామంలో నీట మునిగిన పత్తి, కంది తదితర పంటలను కాలినడకన తిరుగుతూ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో భారీ పంట నష్టం వాటిల్లింది. గత కొద్ది రోజులుగా జిల్లాలో కురుస్తున్న వాన జిల్లాను అతలాకుతలం చేసింది.

భారీ వర్షాల ప్రభావంతో పంటలు ముంపుకు గురై, ఎందుకు పనికిరాకుండా మారి రైతులకు కన్నీళ్లు మిగిల్చాయి.భారీ వర్షాలు, వరదల వల్ల గ్రామాలలో రవాణా వ్యవస్థ దెబ్బతింది, రోడ్లు ధ్వంసమయ్యాయి. రవాణా స్తంభించిపోయి జనజీవనం అస్తవ్యస్తమైంది. రోడ్లు జలమయం కావడంతో పాటు, వాగులు పొంగిపొర్లడం వల్ల కల్వర్టులు కొట్టుకుపోయి రవాణా మార్గాలు పూర్తిగా నిలిచిపోయాయి.వర్ష తీవ్రతకు చాలా ఇల్లు శిథిలావస్థకు చేరి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయి, కొన్నిచోట్ల ఇళ్లలోకి వరద నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.భూమికి 7 ఫీట్ల లోపల ఉన్న మిషన్ భగీరథ పైపులు సైతం వరద తీవ్రతకు కొట్టుకుపోయి గ్రామాల్లో మంచి నీరు లేక ప్రజలు అత్యంత దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లతో సహా కొట్టుకుపోయాయి,



గ్రామాల్లోని ప్రజలు చిమ్మ చీకట్లో భయం భయంగా బతుకుతున్నారు.వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించి లినష్టపోయిన ప్రతి రైతన్నకు ఎకరానికి రూపాయలు 25 వేలు పంట నష్టపరిహారం చెల్లించాలి.నష్టపోయిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం నష్ట పరిహారం అందించడంలో జాప్యం చేస్తే ఊరుకునేది లేదు, పెద్ద ఎత్తున రైతులతో కలిసి ఆందోళనలు చేపడతాం.స్పీకర్ వెంటనే నియోజకవర్గంలోని ముంపు గ్రామాల్లో పర్యటించి, పరిస్థితిని సమీక్షించి, రావాణ వ్యవస్థను పునరుద్ధరించడానికి తగిన చర్యలు చేపట్టాలి. పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు అందాల్సిన పంట నష్టం జాప్యం లేకుండా అందేలా చూడాలి. విద్యుత్ సరఫరాను పునరుద్దరించాలి.

# బంట్వారం మండల ప్రజలు భారీ వర్షాలకు జాగ్రత్తలు తీసుకోవాలి

రైతులు ఎట్టి పరిస్థితుల్లో వాగులు వంకలు దాటరాదు

టిడిపి వికారాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ కొల్లెల్లి నర్సింలు

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



గత మూడు రోజుల కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాలలో రోడ్లు పంట పొలాలు వర్షాలకు కొట్టుకుపోవడంతో చాలా పంట నష్టం ఆస్తి నష్టం రైతులు కలగడంతో ఇబ్బందులకు గురైన సంగతి తెలిసిందే అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలలో రోడ్లు వర్షాలకు పూర్తిగా ధ్వంసం కావడంతో ప్రజలకు వెళ్లే మార్గాలు లేకుండా పోవడం జరిగిందని పేర్కొన్నారు వెంటనే ప్రభుత్వం దీనిపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాలని పేర్కొన్నారు అదేవిధంగా గ్రామాలలో కూలీల ఇళ్లల్లో కుటుంబీకులకు ఆర్థిక సాయం అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు వచ్చే మరో మూడు రోజుల వరకు అల్పపీడనం ఏర్పడి భారీ నుంచి అతి భారీ వర్షాలు ఉండడంతో ప్రజలు ఎవరు కూడా అత్యవసరమైతేనే బయటికి రావాలని లేనిచో ఇంట్లోనే ఉండే విధంగా చూసుకోవాలని పేర్కొన్నారు.

# యువసేవ పురస్కారం అందుకున్న పి ఎన్ పి ఎస్ వ్యవస్థాపకులు - ఘనపూర్ రాఘవేందర్ గౌడ్

**నీలగిరి వార్త/ పరిగి**

వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ కేంద్రంలో ఎస్ వి గార్డెన్ లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గురువందన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప మాట్లాడుతూ ఘనపూర్ రాఘవేందర్ గౌడ్ సమాజంలో తన వంతు పరిగి పరిరక్షణ సమితి స్థాపించి స్థానిక సమస్యలపై విద్యా అభివృద్ధిపై మరియు ఆధ్యాత్మికంగా సమాజంలో ఎన్నెలేని కృషి చేస్తున్నందున వారికి యువసేవ పురస్కారం ఇవ్వడం చాలా సంతోషిస్తున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు వెంకటేశం రమేష్ ఉపాధ్యాయ సంఘం నాయకులు అంజిరెడ్డి శ్రీనివాస్ మహేందర్ సార్ బిజెపి నాయకులు పెంటయ్య బాలకృష్ణారెడ్డి రామచందర్ ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యే పర్యటన

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (సెప్టెంబర్ 27):**

హస్తినపురం డివిజన్ పరిధిలోని ఖాద్రి కాలనీ లో శనివారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ,హస్తినాపురం మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్ నాయక్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పారిశుధ్యం, వీధి దీపాల అంతర్గత రోడ్డల సమస్యలను స్థానికులు వారి దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతం కాలనీ లో అంతర్గత రోడ్లు ఉన్నాయని అందులో కొన్ని రోడ్లలో మాత్రమే డ్రైన్స్ సదుపాయాలు ఉన్నాయని మిగిలి ఉన్నరోడ్ల లో కూడా నూతన డ్రైన్స్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే కొన్ని వీదులలో డ్రైన్స్ నిర్మాణం పూర్తి అయిందని నూతన సీ.సీ.రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నూతన డ్రైన్స్ గురించి అధికారులచే మాట్లాడి పనులు ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే నూతన రోడ్లు వేస్తామని తెలిపారు. గతంలో మేము చేసిన అభివృద్ధి తప్ప ఇక్కడ ఎవరు ఏమి అభివృద్ధి చేయలేదని అన్నారు. తప్పకుండా ఇట్టి పనులు మేమే చేస్తామని కాలనీ వాసులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హస్తినపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు సత్యంచారి,నాగిరెడ్డి, భిక్షపతి చారి,కాలనీ అధ్యక్షులు జామిర్ భాయ్,మహమ్మద్ కుద్రి,సయ్యద్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉక్కు మనిషి కొండా లక్ష్మణ్ బాపూజీ కు ఘన నివాళులు అర్పించిన భీమ్ భరత్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ఎల్ బి స్టేడియం లోనీ తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేన రెడ్డి కార్యాలయంలో తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి లో పాల్గొని ఘన నివాళులు అర్పించిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాపూజీ గొప్ప నాయకుడు, త్యాగధనుడు, అందరికీ ఆదర్శప్రాయుడు అన్నారు. తెలంగాణ ఉక్కు మనిషి మన బాపూజీ అని అన్నారు. కౌన్సిలర్ పోస్టు వస్తే అట్టిపెట్టుకునే ఈ రోజుల్లో తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేశారని కొనియాడారు. లక్ష్యమే ధ్యేయంగా ముందుకెళ్లిన ఆయన మనకు మార్గదర్శులు అన్నారు. . చాలా మంది త్యాగాలు చేసినా.. బాపూజీ లాంటి త్యాగం చేసిన వారిని చూడలేదు అన్నారు...



# భారీ నుండి అతి భారీ వర్షాల కారణంగా ఎవరు బయటకు రాకూడదు

## - ఏక్ మామిడి యూత్ అధ్యక్షులు ముక్కు పరమేష్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**



గత రెండు మూడు రోజుల్లో కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఎవరు కూడా బయటికి రాకుండా తగు చర్యలు తీసుకునే విధంగా మార్చుకోవాలని ఎక్మామిడి యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు పరమేష్ పేర్కొన్నారు అదేవిధంగా రైతులు ఎవరైనా పొలాల దగ్గరికి వెళ్లాలంటే వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టిన తర్వాతనే వెళ్లాలని పేర్కొన్నారు. మరొక రెండు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించడం జరిగిందని పేర్కొన్నారు దాని దృష్టిలో ఉంచుకొని ప్రజలు బయటికి రాకుండా జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు గ్రామంలో ఎక్కడైనా ఇనుప స్తంభాలు మురుగు కాలువ లాంటివి ఉంటే వాటి దగ్గరికి చిన్న పిల్లలు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు చేను దగ్గర నిండుగా నిండిన బావుల దగ్గరికి కరెంటు తీగలు వేలాడుతుంటే చూసి నడవాలని పరమేష్ పేర్కొన్నారు

# సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి ఏపీ వి డబ్ల్యూ ఎస్ సి జేఏసీ ఆధ్వర్యంలో గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక పిలుపు మేరకు తాళ్లపూడి మండల సచివాలయ ఉద్యోగుల అధ్యక్షులు తాతోలు వరప్రసాద్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. తాళ్లపూడి మండలంలో ఉన్న సచివాలయల ఉద్యోగస్తులు అందరూ శనివారం తాళ్లపూడిలో గాంధీ అంబేద్కర్ విగ్రహాలకు సచివాలయ ఉద్యోగస్తుల సమస్యల వినతి పత్రాలను విగ్రహాల వద్ద పెట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సచివాలయ సంఘ నాయకులు మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి నిర్వహించే సర్వేలు మరియు ఇతర పనుల నుండి విముక్తి కల్పించాలని. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులను మాతృ శాఖలకు అప్పగించాలని సమయపాలన లేని ఒత్తిడితో కూడిన విధుల నుండి విముక్తి కల్పించాలని ,నేషనల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని,ప్రస్తుతం అమలవుతున్న రికార్డ్ అసిస్టెంట్ క్యాడర్ను జూనియర్ అసిస్టెంట్ క్యాడర్గా మార్పు చేయాలని అన్ని విభాగాల వారీగా ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు చేసి జిల్లాల వారిగా సీనియార్టీ జాబితా విడుదల చేయాలని ఆరు సంవత్సరాలు సర్వీస్ పూర్తయిన వారికి ఏఏఎస్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని,సచివాలయ ఉద్యోగులను స్టేషన్ సీనియార్టీ ఆధారంగా పారదంగా బదిలీలు జరిగే ప్రత్యేక విధి విధానాలు ఖరారు చేస్తూ ప్రభుత్వం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.



# భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా నవాబుపేట్ మండలంలోని గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

నవాబుపేట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**



నవాబుపేట్ మండల గ్రామాల ప్రజలకు తెలియజేయునది ఏమనగా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి ఇబ్బందులు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని నవాబుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్ అన్నారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చించల్పేట్ అక్నాపూర్ అత్తాపూర్ గంగాడ పూలపల్లి ఈ గ్రామాల ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు ప్రతి గ్రామానికి వాగులు నిండి పొర్లుతున్నాయని ప్రజలు ఎటు పరిస్థితిల్లో వాగులు దాటే ప్రయత్నం చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు అదేవిధంగా మిగతా గ్రామాల్లోని ప్రజలు కూడా గ్రామాలలోని పాడుబడ్డ ఇండ్లలో ఉండకుండా ఇనుప స్తంభాలను ముట్టుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు రైతులు వర్షాలు నిండుకుండల్లా కురిసిన పొలాల దగ్గరికి వెళ్లకుండా బావులు చెరువుల దగ్గరకి వెళ్లి సాహసాలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని . తలారి శేఖర్ పేర్కొన్నారు అదేవిధంగా గ్రామాలకు వెళ్లే రోడ్లు పూర్తిగా ధ్వంసం కావడంతో వాహనాల పైన ప్రజలు చీకటి కాకముందే తమ గమ్యానికి చేరుకునే విధంగా జాగ్రత్త పడాలన్నారు ప్రతి గ్రామానికి వెళ్లే దారులు నీళ్లు నిలిచి చాలా భయానకారంగా మారిందని అన్నారు మరొక మూడు రోజులు ఈ వర్షాలు అల్పపీడనంతో కూడుకొని రావడం ఉంటుందని పేర్కొన్నారు దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు నవాపేట్ మండలంలోని ప్రతి గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తోటి నాయకులకు కానీ అధికారులకు కానీ తెలియజేయాలని పేర్కొన్నారు ఎవరైనా ఇబ్బందులకు గురైతే పక్కవారి సహాయము కోరాలని పేర్కొన్నారు. నవపేట్ మండలంలోని ఏ గ్రామంలోనైనా సమస్యలు ఉంటే వెంటనే తోటి స్నేహితులతో పంచుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణా ఉద్యమ కారకులు

- స్వాతంత్ర్యఉద్యమములో చురుకుగా పాల్గొన్నారని, ప్రతి ఒక్కరు అయన ను స్పూర్తిగా తీసుకోవాలని

- జిల్లా అదనపు కలెక్టర్ (స్తానిక సమస్తలు )సుదీర్

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

శని వారం వికారాబాద్ జిల్లా కల్లెక్టేట్ సమావేశము హాలు నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 110 వ జయంతి సందర్భంగా అయన చిత్ర పటానికి అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి , డి ఆర్ ఓ మంగీ లాల్ తో కలిసి జ్యోతి ప్రజల్వన గావించి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడుగా, తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ముఖ్య పాత్ర పోషించారని, వారి సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. 1969వ సంవత్సరంలో తొలి దశ పోరాటం లోనే కీలక పాత్రా పోషించి, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి అండగా దీక్షను చేయడమే కాకుండా తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసి ఉద్యమానికి అండగా నిలిచిన మహానీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన యోధుడు ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ తనకంటూ ఏమి లేకుండా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి సమావేశాలు ఏర్పాటు చేసుకొనుటకు తన యొక్క ఆస్తులు మొత్తం కూడా దానం చేసిన త్యాగశీలి, ఆయన తుది శ్వాస వరకు తెలంగాణ రాష్ట్ర సాధనకు, బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చేందాలని ఆశించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల సేవలను గుర్తించి అనేక కార్యక్రమాలను అధికారికంగా జరపడం సంతోషాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమములో బి సి సంక్షేమ అధికారి మాధవ రెడ్డి, డి టి డి ఓ కమలాకర్ రెడ్డి, మత్స్య శాఖ అధికారి వెంకయ్య, పంచాయత్ రాజ్ ఈ ఈ ఉమేష్ కుమార్ , డి పి ఆర్ ఓ చెన్నమ్మ, శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా అధికారులు కల్లెక్టేట్ సిబంది , తదితరులు పాల్గొన్నారు.



# పండుగ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సత్ప్రవర్తనతో మెలగాలి.

మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లను హెచ్చరించిన

**వరంగల్ అడిషనల్ ఎస్పీ శుభం.**





శనివారం మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి 44 మంది రౌడీ షీటర్స్ ని పోలీస్ స్టేషన్కు పిలిపించి ముందస్తు నేర నివారణ ప్రక్రియలో భాగంగా రానున్న సద్దుల బతుకమ్మ దసరా పండుగ ఉత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉండడానికి రౌడీషీటర్స్ అందరినీ ఎటువంటి గొడవలలో తలదూర్చే వద్దని ప్రశాంతమైన వాతావరణంలో పండుగ జరిగే విధంగా సత్ప్రవర్తన కలిగి ఉండాలని హెచ్చరించి 44 మంది రౌడీషీటర్స్ని మంచి ప్రవర్తన నిమిత్తం ఖిలా వరంగల్ తహసిల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ ఏఎస్పీ శుభం ఐపీఎస్ , మిల్స్ కాలనీ సిఐ బొల్లం రమేష్ , ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై బీసీ సంఘాల హర్షం జీవో నెంబర్ 9 ని విడుదలచేసిన రాష్ట్ర ప్రభుత్వంకు ధన్యవాదాలు తెలిపిన

- బీ.సీ సేన జాతీయకార్యదర్శి డాక్టర్ నరాల రుక్మాలరావు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 27**

మునగాల:బీసీలకు 42 శాత రిజర్వేషన్లపై బీసీ సంఘాల హర్షం...... బీసీలకు స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్లు కేటాయిస్తూ జీవో నెంబర్ తొమ్మిదిని విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని బీసీ సంఘాల హర్షం ప్రకటించాయి,
ఈసందర్భంగా బీసీ సేన జాతీయ కార్యదర్శి డాక్టర్ నరాల రుక్మా రావు బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ, బీసీ ఉద్యమ నేత రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య 40 సంవత్సరాలుగా బీసీ హక్కుల కోసం పోరాటం చేస్తూ స్థానిక సంస్థల రిజర్వేషన్లు కోసం హైకోర్టులో ఫీల్ దాఖలు చేసి హైకోర్టు కులగనన చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది బీసీ హక్కుల కోసం పోరాడారని గుర్తు చేశారు ఈ సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం పట్ల బీ.సీ.సంఘాల నాయకులు హర్షం ప్రకటించారు ఈకార్యక్రమంలో అక్కినపల్లి ఉపేందర్, బడేటి సత్యం మండవ లింగయ్య, హసేన్, హుజూర్, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకి ప్రతీక బతుకమ్మ పండుగ

జిల్లా కలెక్టర్ కార్యాలయం లో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

బతుకమ్మ పండుగ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సతీమణి తో కలిసి పాల్గొని గౌరమ్మ కి పూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలో పూలను పూజించే సంస్కృతి మన తెలంగాణ లోనే వుందని, మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మను అలకరించి గుమ్మడి బొడ్డెమ్మ, పసుపు గౌరమ్మ కొలువు దీరగా బతుకమ్మ చుట్టూ మహిళలు పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ ఆడబిడ్డలు వైభవంగా బతుకమ్మ పండుగ చేయటం కనువిందుగా ఉందని అన్నారు. ప్రజలందరూ ఆనందంగా నవ్వుతూ, సుఖ సంతోషాలతో జీవించాలని కలెక్టర్ ఆకాక్షించారు. కలెక్టరెట్ మహిళా ఉద్యోగులతో కలిసి కలెక్టర్ సతీమణి బతుకమ్మ ఆడారు. కలెక్టరెట్ ప్రాంగణం అంత బతుకమ్మ ఆడుతూ పాటలు పాడటంతో వేడుకలు అంబరాన్ని అంటాయి. బతుకమ్మ వేడుకలలో మొదటి బహుమతి మహిళ, శిశు సంక్షేమ శాఖ కు, ద్వితీయ బహుమతి డి ఆర్ డి ఏ శాఖ కు, తృతీయ బహుమతి ఐ డి ఓ సి (డి ఎం హెచ్ ఓ, ట్రెజరి, బాల సద న్, రెవిన్యూ ) సిబ్బంది కి , ప్రత్యేక బహుమతి టి ఎస్ ఎస్ కళాకారులకు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.... కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు, డి డబ్ల్యూ ఓ దయానందరాణి, డి సి ఓ పద్మ, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, అధికారులు, సిబ్బంది, తదితరులు హాజరైనారు.





# ఘనంగా వేపాకుల దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ట

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని చిన్నగోగాడ గ్రామంలో వేపాకుల దుర్గమ్మ తల్లిని ఘనంగా ప్రతిష్టించారు. గ్రామానికి చెందిన అద్దేపల్లి చిన్న అప్పారావు పొలంలో వేప చెట్టుకు 2013లో పాలు కారడంతో పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారు కలలో కనిపించి ఆలయాన్ని నిర్మించాలని కోరగా గ్రామస్తుల సహకారంతో ఆలయాన్ని నిర్మించినట్లు ఆలయ ధర్మకర్త అద్దిపల్లి చిన్న అప్పారావు తెలిపారు. దసరా ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని ఆలయాన్ని పూర్తి చేసి అమ్మవారిని ప్రతిష్టించాలని దృఢ సంకల్పంతో నిర్మాణం పూర్తి చేసి శనివారం వేద పండితుల మంత్రోత్సవాల మధ్య అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించడమే కాకుండా ఆలయ కలశాన్ని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా గ్రామంలోని భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహించడమే కాకుండా కలసానికి దాన్యాభిషేకం పాలాభిషేకం నీటి అభిషేకం జరిపి మంగళ వాయిద్యాలు నడుమ ఘనంగా ప్రతిష్టించారు. ఈ సందర్భంగా భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. శనివారం రాత్రి భవాని భక్తులచే భజన కార్యక్రమాన్ని నిర్వహించారు.





# 62వ సర్వసభ్య సమావేశం



**మర్రిగూడ నీలగిరి వార్త సెప్టెంబర్ 27:**

మండలంలోని శివన్నగూడ రైతు సేవ సహకార సంఘం కార్యాలయఆవరణ నందుఈనెల29న సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం చైర్మన్ బాలం నర్సింహఒక ప్రకటనలో తెలిపారు.

# తెలంగాణ గర్వించే గొప్ప మానవతావాది కొండ లక్ష్మణ్ బాపూజీ

- సూర్యాపేటలో ఘనంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు

**సూర్యాపేట:-**

తెలంగాణ గర్వించే గొప్ప మానవతావాది కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు మిట్టకోల సతీష్ అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి సందర్భంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కుడకుడ రోడ్ లో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆద్వర్యంలో బాపూజీ విగ్రహం వద్ద కొండ లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పించి మాట్లాడారు. ఉద్యమకారుడిగా, ప్రజాస్వామికవాదిగా పీడిత ప్రజల పక్షపాతిగా, నిబద్ధత కలగిన గొప్ప రాజకీయ నాయకుడిగా పలు పార్శ్వాలతో కూడిన కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం రేపటి తరానికి ఆదర్శనీయమన్నారు. అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం సహకార రంగాల పటిష్టత కోసం జీవితకాలం కృషి చేశారన్నారు. బహుజన నేతగా, నేతన్నలైన పద్మశాలీలను సంఘటితం చేశారని తెలంగాణ కోసం నాడు తన మంత్రి పదవికి రాజీనామా చేసిన బాపూజీ స్ఫూర్తి మలిదశ తెలంగాణ సాధన పోరాటంలో ఇమిడి ఉందన్నారు. సామాజిక తెలంగాణ వస్తేనే బాపూజీ ఆశయం నెరవేరుతుందని ఆ దిశగా మనమంతా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వూర రామ్మూర్తియాదవ్, మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, పెద్దిరెడ్డి రాజా, మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న, నిమ్మల వెంకన్న, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం నాయకులు మిట్టకోల మధు, రవి, కేతం రమేష్, కోట వీరయ్య, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, కడారి శ్రీను, మోత్కురి, మధు, మిట్టకోల ఉపేందర్, యెల్లె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు సముచిత న్యాయం

రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి కృషి ఫలితమే స్థానిక సంస్థల ఎన్నికల లో 42% రిజర్వేషన్ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్. 9 బిసి రిజర్వేషన్ కోసం టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సూచన మేరకు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశామన్నారు. రాహుల్ గాంధీ కామారెడ్డిలో డిక్లరేషన్ లో బీసీలకు 42% రిజర్వేషన్ ఇస్తామన్న హామీని నెరవేర్చాడని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో తెచ్చి బీసీలకు సముచిత న్యాయం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని కొనియాడారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని బీసీ ప్రజలుఆదరించి మరిన్ని సీట్లు గెలుచుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, పెద్దిరెడ్డి రాజా, బంటు చోక్కయ్య గౌడ్ వెలుగు ఎంకన్న, మధు, అంజయ్య, ఉపేందర్, జ్యోతి కరుణాకర్, సోమన్న, కరుణాకర్ రెడ్డి, ధర్మ తదితరులు పాల్గొన్నారు.



# ఆపదలో అప్పన్న హస్తం అందిస్తున్న ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సొసైటీ

**దేవరకొండ నీలగిరి వార్త**

ఎక్కడో ఒక దగ్గర ఆసుపత్రి ఖర్చులకు అని , ఆపరేషన్ కు విద్య ఇలాంటి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందిస్తూ ఆధర అభిమానులు చూడకుంటున్న ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సొసైటీ మరొక అనారోగ్యానికి గురైనటువంటి విద్యార్థి కి హార్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.

ప్రవీణ్ అంతానికి కిడ్నీ ఫెయిల్ అయింది. అందుకుగాను సి కే డి అనగా క్రానిక్ కిడ్నీ డిసీస్ తో హాస్పటల్లో అడ్మిట్ అయినాడు. వైద్యానికి 14 లక్షలు ఖర్చు అవుతుందట. అయితే ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సొసైటీ సభ్యులు 22వేల 500 రూపాయలను అందించడం జరిగింది .




# చిల్లాపురం సెక్టర్ పరిధిలో పోషణ మాసం కార్యక్రమం, బతుకమ్మ సంబరాలు హాజరైన సూపర్వైజర్ ఆర్ వాణి

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/**

**సెప్టెంబర్ 27**



మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని చిల్లాపురం సెక్టర్ లో పోషణ మాసం కార్యక్రమం సిడిపిఓ రేఖల మమత ఆదేశానుసారం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16 వరకు పోషణ మాసాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిల్లాపురం సెక్టర్లో పోషణ మాసం, బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పూలతో రంగురంగుల పూలతో టీచర్లు బతుకమ్మను పెడుతారు. సందడి వాతావరణం గా ఎంతో ఆహ్లాదకరంగా బతుకమ్మ ఆటపాటలు ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఆర్ వాణి, చిల్లాపురం సెక్టర్ పరిధిలో టీచర్స్ అందరూ పాల్గొన్నారు



# ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీల వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ

లాటరీ ద్వారా వార్డుల రిజర్వేషన్ ప్రక్రియను ప్రకటిస్తున్న మండల అధికారులు

ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్ ""తహసిల్దార్ వి సరిత"

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 27**

మునగాల:మండలకేంద్రంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ వార్డుల రిజర్వేషన్ ప్రక్రియను స్థానిక ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్,తహసిల్దార్ వి సరిత, సీ.ఐ.డి రామకృష్ణారెడ్డి, ఎం.పి.ఓ. నరేష్, ఆధ్వర్యంలో మరియు వివిధ పార్టీలనాయకులు, సమక్షంలో వార్డుల రిజర్వేషన్ ప్రక్రియను నిర్వహించారు, మండలంలో ఉన్న 22 గ్రామపంచాయతీలో గా ను, వార్డులు 210, జనరల్ 65, బీసీ 84, ఎస్సీ 48, ఎస్టి 13, వార్డుల రిజర్వేషన్ ప్రక్రియను లాటరీ ద్వారా తీయడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, బిఆర్ఎస్ పార్టీ జిల్లానాయకులు కందిబండ సత్యనారాయణ, సిపిఐ మండలకార్యదర్శి చిల్లంచర్లప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటు అశోక్ కుమార్, ఎల్.పి రామయ్య, గడ్డం లింగయ్య, చందా చంద్రయ్య, జిల్లాపల్లి వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు, టి చంద్రశేఖర్, టైపిస్ట్ కమర్ సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ పురపాలక ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

- ముఖ్యఅతిథిగా హాజరైన దేవరకొండ ఎమ్మెల్యే

**దేవరకొండ నీలగిరి వార్త**

పువ్వులను పూజించే గొప్ప పండగ బతుకమ్మ అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్న బతుకమ్మ సంబరాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, దేవరకొండ పురపాలక శాఖ, పురపాలక ప్రత్యేక శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఫంక్షన్ హాల్లో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన బతుకమ్మ సంబరాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరు కాగా మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ ఆడపడుచులను తెలంగాణ వ్యాప్తంగా తొమ్మిది రోజులు వాడవాడల బతుకమ్మ సంబరాలను జరుపుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే ఈ బతుకమ్మ తెలంగాణ సాంప్రదాయ పండగ అని మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వై .సుదర్శన్ ,ఏ ఈ రాజు, పర్యావరణ పరిరక్షణ అధికారి శక్రు నాయక్, తెలిపారు. మేనేజర్ రాకేష్, ఏం ఏ సిరాజ్ ఖాన్, శ్రీశైలం యాదవ్, పొన్నబోయిన సైదులు , గాజుల మురళి,సిడిపిఓ చంద్రకళ, సూపర్వైజర్స్ విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ మున్సిపల్ ఆర్పి లు , ఆశా వర్కర్లు, మునిసిపల్ సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# చందుర్తిలో కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి భూమి పూజ

### కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

### చందుర్తి మండల పద్మశాలి అధ్యక్షులు చిలుక పెంటయ్య

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిది**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో స్వాతంత్ర సమరయోధులు కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి జరుపుకొని ఇదే రోజు లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి భూమి పూజ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లు రుద్రంగి పద్మశాలి అధ్యక్షులు ఓం ప్రకాష్ మంచే రమేష్ రుద్రంగి సెస్ డైరెక్టర్ ఆకుల గంగాధర్ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలకల తిరుపతి మాజీ సర్పంచ్ మేడిశెట్టి ఆనందం మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ పిఎసిఎస్ చందుర్తి అధ్యక్షులు తిప్పని శ్రీనివాస్ టిఆర్ఎస్ నాయకులు బైరగోని రమేష్ ఈర్లపల్లి రాజు పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గాజుల సత్తయ్య వేములు శ్రీను గాజుల సుధాకర్ మాజీ సర్పంచ్ ఆనంద్ మాజీ సర్పంచ్ బాపురావు చందుర్తి గ్రామ పెద్దలు యువకులు కుల సంఘాల అధ్యక్షులు యూత్ సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు



# వేములవాడ ప్రభుత్వ కళాశాలలో ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

### సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక్ దినోత్సవం సందర్భంగా

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రపంచ పర్యాటక రంగం గురించి బోధించే అధ్యాపకులు అయిన. జి. ఆశోక్, ఎమ్, మహేందర్ రెడ్డిని కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ శరత్ కుమార్ ఎన్. ఎస్.ఎస్. అద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వీచిన్న సంస్కృతులు సంప్రదాయాలు, సాహిత్య, ఆధ్యాత్మిక, పర్యాటక ప్రదేశాల గురించి తెలుసుకోవడంలో పర్వాటక రంగం ఎంతో ఉపయోగపడడమే గాకుండా . విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి కాబట్టే ఆసక్తి గల విద్యార్థులు టూరిజం కోర్సులో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శరత్ కుమార్ ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ రవీందర్ మరియు. అద్యాపక అద్యాపకేతర మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గోన్నారు.



# రోడ్ల భవనాల శాఖ చీఫ్ సెక్రటరీ కు నోటీసులు జారీ చేసిన కోర్టు ప్రాణాలను బలిగొంటున్న పాలకులు అధికారులు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం – నర్సీపట్నం బి.ఎన్. ప్రదాన రహదారి విషయం పై శనివారం అధికారులు ఇచ్చిన వాంగ్మూలం తో, 9వ ఆదనపు జిల్లా కోర్టు అధికారులు నిర్లక్ష్య వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏపీ రోడ్లు భవనాలు శాఖ చీఫ్ సెక్రటరీ కు కోర్టు నోటీసులు జారీ చేస్తూ ఈ కేసును నవంబర్ 15కు వాయిదా వేసింది. ఆర్క్, ఫోరం ఫర్ బెటర్ చోడవరం, మండల వికలాంగుల సంక్షేమం సంఘం, న్యాయవాదులు ఆధ్వర్యం లో చేస్తున్న న్యాయపోరాటం అందరికీ తెలిసిన విషయమే. అధికారులు, పాలకులు కాంట్రాక్టర్ అలసత్వం నిర్లక్ష్యం వెరశి విజయరామరాజు పేట కాజ్ వద్ద 8 వ తరగతి చదువు తున్న అడారి రోహిత్ (13), వడ్డాది గ్రామానికి చెందిన సుబ్బారావు తాచేరు నదుల్లో కొట్టుకుపోయి దుర్మరణం పాలయ్యారు. ఈ విషయం స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎం ఎస్ రాజుతో సహా ప్రతి వ్యక్తి గుండెని కలిచివేసింది, కంట తడిపెట్టించింది. ఈ నేపథ్యంలో చోడవరం ఎంఎల్ఏ అధ్వాన్న రోడ్లు విషయమై అసెంబ్లీ లో ప్రస్తావించడం, జన సేన నాయకులు నియోజక వర్గం ఇన్చార్జి పీవీఎస్ఎన్ రాజు మరణించిన బాధిత కుటుంబాలని పరామర్శించడం వారి ప్రతి ప్రయత్నం ఉద్యమానికి ఉతం ఇస్తుంది అనడం లో సందేహం లేదు. ఈ పరిస్థితుల్లో చోడవరం జిల్లా కోర్టు లో అధికారులు శనివారం హాజరవడం జరిగింది. ఎప్పటిలానే వర్షాలు వల్ల వెయ్యలేకపోయాము.నెలరోజుల్లో డబుల్ రోడ్డు నిర్మాణమే నేరుగా ప్రారంభిచేస్తాం అని అధికారులు చెప్పడంతో ఒకింత అసహనం., ఆవేశం..ఆవేదన చోటుచేసుకున్నాయి. అధికారుల, కాంట్రాక్టర్ నిర్వాకం … పాలకుల భాధ్యత రాహిత్యం తో.. అధ్వాన్న రోడ్లు నిర్మాణం లో అధికారుల వాంగ్మూలంతో 9వ అదనపు జిల్లా జడ్జి సీరియస్ నెస్ తో ఏ.పి. రోడ్లు భవనాలు శాఖ చీఫ్ సెక్రటరీ ని కూడా ప్రతివాధులు గా చేర్చి నోటీసులు ఇవ్వడానికి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. లక్షల మంది తరపున బాధిత కుటుంబాల తరపున, నష్టపోయిన వ్యాపారులు, వాహన దారులు తరపున, విద్యార్థులు ఉద్యోగులు ఉపాధ్యాయులు తదితరులు తరపున కోర్టు తీర్పుకు ప్రజా సంఘాలు తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కేసును హై కోర్టు లో కూడా వేయడానికి ప్రజా సంఘాలు ముందుకు వచ్చాయిని, కాజ్ వే నిర్మాణం లేకపోవడం వల్ల చనిపోయిన బాధిత వ్యక్తుల కుటుంబాల తరపున మరో ప్రి లిటిగేషన్ కేసు(పి ఎల్ సి)..ప్రజాసంఘాలు వెయ్యడానికి ముందుకు వచ్చాయిని వారు తెలియజేశారు.



# రక్తదానం ప్రాణదానం తో సమానం - హైకోర్టు న్యాయమూర్తి

రక్తదానం ప్రాణదానంతో సమానమని హైకోర్టు న్యాయమూర్తి నందికొండ నర్సింగ్ రావు అన్నారు. జిల్లాకోర్టు ఆవరణలో శనివారం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, రెడ్?క్రాస్ సొసైటీ, ప్రభుత్వ ఆస్పత్రి సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.
హైకోర్టు న్యాయమూర్తికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి వరప్రసాద్, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర , జిల్లా న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు ఘన స్వాగతం పలికారు. కోర్టు ఆవరణలో మొక్కలు నాటి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ.. రక్తదానం చేయడం గొప్ప విషయమన్నారు.
రక్తదానం చేయడం వల్ల ఒకరి ప్రాణం కాపాడే అవకాశం ఉందని తెలిపారు. రక్తదానం ప్రాణాలను కాపాడే పుణ్యకార్యమని, ముఖ్యంగా తలసేమియా బాధిత చిన్నారులకు ఇది ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. తాను కూడా రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యుడినని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని సూచించారు. అనంతరం రక్తదాతలకు అభినందన పత్రాలు అందజేసి, పండ్లు రిఫ్రెష్‌మెంట్స్ పంపిణీ చేశారు. జిల్లాలోని న్యాయమూర్తులతో సమావేశమై జుడీషియల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం కోర్టు భవనాన్ని సందర్శించి, కామారెడ్డి జిల్లా కోర్టుకు ప్రభుత్వం కేటాయించిన భూమిని ప్రత్యక్షంగా పరిశీలించారు. అంతకుముందు రామారెడ్డి ఇసన్నపల్లి శ్రీ కాలభైరవ స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో కామారెడ్డి సబ్? డివిజన్? ఏఎస్పీ చైతన్య రెడ్డి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కామారెడ్డి కార్యదర్శి నాగరాణి, కామారెడ్డి సీనియర్ సివిల్ జడ్జి డా.సూర సుమలత, ప్రథమ జూనియర్ సివిల్ జడ్జి సుధాకర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి దీక్ష, బిచ్కుంద జూనియర్ సివిల్ జడ్జి వినీల్ కుమార్, ఎల్లారెడ్డి న్యాయమూర్తి సుష్మ, బాన్సువాడ న్యాయమూర్తి భార్గవి, జిల్లా అటవీ శాఖ అధికారి నిఖిత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద రమేశ్, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.



# వన గుమ్మలో స్వస్థనారి సత్తా పరివార్

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగిపుట్టు మండ%శ్రీఖఎ% లోని వనుగుమ్మ పంచాయితీ, సచివాలయం పరిధిలో, స్వస్తనారి సత్తాక్ పరివర్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి, లబ్బురు పిహెచ్ డాక్టర్ శ్యామ్ బాబు అధ్వారంలో, మెడికల్ క్యాంప్ నిర్వహించారు, ఈ నేపథ్యంలో వన గుమ్మ రంగబయలు పంచాయితీ అంగన్వాడి కార్యకర్తలు ఈనెల 17 నుంచి అక్టోబర్ 16 వరకు పోషకాహార మహా కార్యక్రమాలు భాగంగా వేడుక ఘనంగా నిర్వహించడం జరిగింది ,ఈ సందర్భంగా బాలింతలకు పౌష్టికాహారం ప్రాముఖ్యత తో పళ్ళు జాగ్రత్తలు పై సలహా సూచనలు అందించారు, ఈ సందర్భంగా, వన గుమ్మ గ్రామం, అంగన్వాడి కార్యకర్త, ఎం సూరమ్మ, గర్భిణీ స్త్రీలకు, సీమంతం కార్యక్రమాలు, స్థానిక ఎంపీటీసీ, భాగ్యవతి, మరియు, డాక్టర్ శ్యాం బాబు చేతులు మీదుగా సీమంతలు నిర్వహించారు. అనంతరం, ఈ యొక్క కార్యక్రమానికి, స్థానిక, పీసా కార్యదర్శి, కె శంకర్ రావు మాట్లాడుతూ, అందరు కూడా ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, పౌష్టిక ఆహారంతో కూడిన పదార్థాలు తినాలని మన ప్రాంతంలో నేచురల్ దొరికే ది వాడాలన్నీ చెప్పడం జరిగింది, ఈ ప్రోగ్రాంలో, వైద్య అధికారులు డిపార్ట్మెంట్ వారు, అంగనవాడి, ఆశ వర్కర్స్, ఎం సువర్ణ, వి విమల, కే మంగ్లీ, కే జోన్ మతి, పాల్గొన్నారు.



# సమస్యల సాధనకై సచివాలయ ఉద్యోగుల ఆందోళన

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తూర్పుగోదావరి జిల్లా 19 మండలాల్లో ఆంధ్రప్రదేశ్ సచివాలయ ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు శనివారం కొవ్వూరు మండలం దొమ్మేరు, కాపవరం, ధర్మవరం, తోగమ్మి , మద్దూరు, వేములూరు, కుమార దేవం, ఆరికరేవుల సచివాలయ ఉద్యోగులు గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను సచివాలయ సిబ్బంది అందజేసి తమ నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా కొవ్వూరు మండల సచివాలయ నాయకులు మాట్లాడుతూఉద్యోగులను మాతృ శాఖలకు పంపించాలనీ,జూనియర్ అసిస్టెంట్ స్కేల్ అమలు చేయాలనీ,నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలనీ,ప్రభుత్వ సెలవు దినాలలో బలవంతపు పనులు అప్పగించరాదనీ,ఉద్యోగుల ఇంటింటి సర్వే పేరుతో వేధింపులు నిలిపివేయాలనీ, ఆత్మగౌరవం కాపాడాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోకొవ్వూరు మండలంలోని అన్ని సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.





# శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా కనకదుర్గమ్మ పలుచోట్ల భవానీలకు నిత్య అన్నదానాలు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం పాత బస్టాండ్ లో మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వేంచేసిన శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో దసరా నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఆరవ రోజైన శనివారం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. దుర్గా అమ్మవారిని వివిధ రకాల కాయగూర ల తో శాకంబరి (లలిత)గా అలంకరణ చేసి, వేకువజాము నుండి శ్రీ సూక్త సహిత సహస్ర కుంకుమార్చన, పంచామృత అభిషేకములు, హోమం నిర్వహించినట్లు ఆలయ అర్చకులు శివకుమార్ శర్మ తెలియజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు మోటార్ వర్కర్స్ యూనియన్ ఉత్సవ కమిటీ తెలిపారు. మండలంలో దామునాపల్లి, మైచర్లపాలెం, లక్ష్మీపురం, వెంకన్నపాలెం తదితర గ్రామాల్లో దుర్గా శరన్నవరాత్రుల్లో నిత్యం శ్రీ సూక్త విధానంలో భవాని భక్తులచే సామూహిక కుంకుమ పూజలు, నిత్య అన్నదానం నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ బలిరెడ్డి వసుంధర నాగేశ్వరరావు తెలిపారు.




# జాగృతి సిద్ధిఫల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ 6వ ప్రాతినిధ్య మహాజనసభ

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని లక్ష్మీపురం, అడ్డూరు గ్రామాల్లో న సిద్ధిఫల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్, 6 వ సర్వసభ్య మహాజన సభ మరియు జాగృతి సంస్థ మార్గదర్శకులు రైతు కంపెనీల వ్యవస్థాపకులు కీ.శేషులు స్వర్గీయ కందర్ప రామకృష్ణ 60 వ జయంతి వేడుకలను శనివారం సిద్ధి ఫల కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. రైతుల స్ఫూర్తికి నిదర్శనంగా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ప్రాంగణంలో స్వర్గీయ కందర్ప రామకృష్ణ విగ్రహ ఆవిష్కరణ చేసి పూలమాలతో సత్కరించారు. తదుపరి ఆయన సుదీర్ఘ ప్రయాణంలో చేసిన కార్యక్రమాల గురించి సభలో సభ్యులకు తెలియజేశారు.
అనంతరం కంపెనీ చైర్మన్ చేతుల మీదుగా ఆరవ వార్షిక నివేదికను ఆవిష్కరించారు. కంపెనీ సీఈఓ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో జరిగిన లావాదేవీలు, వివిధ 5కార్యక్రమాల గురించి సభలో సభ్యులకు వివరించడం జరిగింది, అలాగే రైతుల స్మార్ట్ బిజినెస్ కార్డు (ఆర్.కార్ట్) ను పాలకవర్గ సభ్యులు, అధికారుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆర్.కార్ట్.రైతులకు ఎలా ఆర్థికంగా ఉపయోగపడుతుందో వివరించారు, అధికారులు, పాలకవర్గ ప్రసంగం, సభ్యుల ఎన్నిక ను జరిపారు. స్వర్గీయ కందర్ప రామకృష్ణల్లో మహోన్నత ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని సభలో సభ్యులందరూ తీర్మానించుకొని, ఆయన 60వ జయంతి వేడుకలు కేక్ కటింగ్ కార్యక్రమంతో ఘనంగా నిర్వహించారు.




# మూడు గంటలకే మూతపడుతున్న సచివాలయాలు

### అధికారుల స్పందించరు ప్రజలకు అందని సేవలు

**వి మాడుగుల/ చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం పుణ్యమా అని ప్రజలకు ప్రభుత్వ సేవలు అందరం దయానియంగా మారింది. ఉదయం 10 గంటలకల్లా చివరానికి చెందిన సిబ్బంది సాయంత్రం ఐదు గంటల వరకు విధి నిర్వహణలో ఉండాలి. కానీ సచివాలయ సిబ్బంది ఎప్పుడు వస్తున్నారో ఎప్పుడు వెళ్తున్నారో వారికే తెలియడం లేదు. సిబ్బంది నిర్లక్ష్యంగా వెదురు నిర్వహించడానికి మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ లోపం అధికంగా ఉందనే ఆరోపణలు లేకపోలేదు. అనకాపల్లి జిల్లా విమాడుగుల మండలంలోని పోతనపూడి అగ్రహారంలో ఉన్న సచివాలయ పరిస్థితి మరీ కడు దయానియంగా మారిందని ఆరోపణలు వెళ్ళు వెత్తుతున్నాయి. ఈ సచివరంలో సిబ్బంది ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో వారికి తెలియడం లేదని ప్రజలు తమ సమస్యల కోసం సచివరనికొస్తే సిబ్బంది దొరకడం లేదని అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. శనివారం ఓ లబ్ధిదారిని మూడు గంటలకు రేషన్ కార్డులో పేరు మార్పు కోసం సచివరానికి వస్తే సచివాలయం తలుపులు వేసి ఉండడంతో పాటు సిబ్బంది ఎవరు కనిపించకపోవడంతో ఆమె కూర్చుని కూర్చుని తిరిగి వెళ్లిన ఘటన చోటుచేసుకుంది. ఈ సమస్యను విలేకరులకు తెలియపరచగా విలేకరుల సంఘటన స్థలానికి రాగా సిబ్బంది ఎవరు కనిపించకపోవడం గమనార్హం. సచివాలయ సిబ్బందికి మూడు గంటల వరకే విధి నిర్వహణ సమయం అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సచివాలయ సిబ్బంది పనితీరును మెరుగుపరిచి ప్రజలకు సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.



## వరంగల్ కమిషనరేట్ లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పరిపాలన భవన ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిధిగా హాజరై ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో కొండా బాపూజీ స్ఫూర్తిదాయాకమైన పాత్ర పోషించారని సీపీ తెలిపారు. కొండా బాపూజీ నివాళులు అర్పించిన వారిలో క్రైమ్స్ డీసీపీ గుణశేఖర్, అడిషనల్ డీసీపీ లు రవి, సురేష్ కుమార్, ప్రభాకర్ రావు, బాలస్వామి, శ్రీనివాస్ తో పాటు ఏసీపీలు, ఆర్.ఐ, ఇన్స్ స్పెక్టర్లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఖిలా వరంగల్ రోడ్డులో నీ హనుమాన్ జంక్షన్ సెంటర్లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఖిలా వరంగల్ మండల కేంద్రం హనుమాన్ విగ్రహం వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి మేరుగు అశోక్,చెన్నూరి దేవేందర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం మేరుగు అశోక్ అధ్యక్షతన జరగగా అయన మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమం లో పాల్గొన్న నాయకుడు తెలంగాణ సాధనకు కృషి చేసిన తెలంగాణ జాతి పీత బాపూజీ విగ్రహంను ఖిలా వరంగల్ మండల కేంద్రంలోఏర్పాటు చెయ్యడానికి జిల్లా పద్మ శాలి నాయకులు, ప్రజా ప్రతి నిధులు సహకారం చెయ్యాలని కోరారు,పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్, గౌరవాధ్యక్షులు కుసుమ సతీష్, గుండేటి నరేందర్,జిల్లా కోఆర్డినేటర్ వాడ్నాల నరేందర్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేశారు, ఈ సందర్భంగా వారి త్యాగాలను కొనియాడారు, విగ్రహ ప్రతిష్ట కు సహాయం చేస్తామని తెలియ చేశారు. ఈ సందర్భంగా అరటిపండ్ల పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు గోరంటల రాజు, బైరి శ్యామ్,యువజన అధ్యక్షులు బేతి అశోక్, %జుజ% మెంబెర్స్ తాళ్ల సమ్మన్న, రాజగోవిందు, ఆడెపు వెంకటేష్,డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు గడ్డం రవి,కోడం ప్రతాప్, వెంగళదాస్ రాజేంద్ర ప్రసాద్, సామల నిరంజన్,పిట్ట రాజేంద్ర ప్రసాద్, శివ కుమార్, కూడికలా సుధాకర్, మాచర్ల కిషన్,మాచర్ల దినదాయల్, మాచర్ల రవీందర్, ఆడెపు బిక్షపతి,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## నెల రోజులలో నేలకొండపల్లి బౌద్ధ క్షేత్ర అభివృద్ధి కార్యచరణ ప్రారంభించాలి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్-27:

నెల రోజులలో నేలకొండపల్లి బౌద్ధ క్షేత్ర అభివృద్ధి కార్యచరణ ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బౌద్ధ స్థూపం సందర్శన అనంతరం పురావస్తు శాఖ సంచాలకులు ప్రొఫెసర్ కె. అర్జున్ రావు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో కలిసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రం అభివృద్ధి మాస్టర్ ప్లాన్ ను ఖరారు చేసి నెల రోజులలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బౌద్ధ క్షేత్రంలోని సంరక్షణ పనులు చేపట్టడానికి 50 లక్షల రూపాయలను రాష్ట్ర పురావస్తు శాఖకు అప్పగించడం జరిగిందని అన్నారు. అంతకు ముందు రెవెన్యూ శాఖ మంత్రివర్యుల ఆదేశాల మేరకు పురావస్తు శాఖ సంచాలకులు ప్రొఫెసర్ కె. అర్జున్ రావు నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రాన్ని సందర్శించడం జరిగిందని, ఈ సందర్శనలో భాగంగా బౌద్ధ క్షేత్రం వద్ద పురావస్తు శాఖ, పర్యాటక శాఖ చేపడుతున్న సంరక్షణ పనులను ముందుకు తీసుకుపోయే విధంగా బౌద్ధ క్షేత్రంలోని మాస్టర్ ప్లాన్లను ఆమోదం పొందటానికి క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలోని బౌద్ధ క్షేత్రం యొక్క మహా స్థూప విహారాలు, చైత్యాలు బయలు పడిన విధానాన్ని గమనించడం జరిగిందని, పనులు ఎక్కడ చేపట్టాలి క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందని, ఈ బౌద్ధ క్షేత్రంలోని పురావస్తు శాఖ 1970 నుంచి 1990 వరకు అనేక దఫాలుగా త్రవ్వకాలను చేపట్టడం జరిగిందని, ఈ త్రవ్వకాల్లోని మహాస్థూప చిత్రాలు, విహారాలు వీటితో పాటు కాయిన్స్ బిట్స్ బుద్ధ విగ్రహాలు బయటపడ్డాయని అన్నారు. ఫస్టు బీసీ నుంచి ఫోర్త్ సెంచరీ, శాతవాహన ఇక్ష్వాకుల విష్ణు కుండీలకు, కాలాలకు శాతవాహన ఇక్ష్వాకు విష్ణు కుండీలకు సంబంధించినవి ఈ త్రవ్వకాల్లో బయట పడిన వస్తువులను అన్నిటిని కూడా ఒక సైట్ మ్యూజియంగా ఈ బౌద్ధ క్షేత్రం దగ్గర ఏర్పాటు చేయాలని డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సంచాలకులు పి. నాగ రాజు, నర్సింగ్ సహాయ సంచాలకులు బుజ్జి, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ శ్రీ భద్రకాళి అమ్మవారి శరన్నవరాత్రులు ఆరవ రోజు భువనేశ్వరి మాత అలంకరణ గందోత్సవం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.





వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవీశరన్నవరాత్రులు ఆరవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గం? 04-00లకు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్ధకులు అమ్మవారిని భువనేశ్వరీ మాతగా అలంకరించడానికి అంగీకార ప్రార్ధన జరిపి సూచన వచ్చిన వెంటనే అమ్మవారిని భువనేశ్వరీమాత గా అలంకరించి పూజారాధనలు జరిపారు. రాత్రి శబ్దన్య తిథి లక్షణే అని శాస్త్రం కాబట్టి ఈ సారి నవరాత్రులు 10 రోజులు వచ్చాయి. అమ్మవారిని ఐదవ రోజు లలితా మహాత్రిపుర సుందరిగా అలంకరించారు. తరువాత ఆరవ రోజు భవానీ మాతగా అలంకరిస్తాము కానీ ఈ సారి 10 రోజులు నవరాత్రులు వచ్చాయి. కాబట్టి అమ్మవారి యొక్క మరియొక్క స్వరూపమైన భువనేశ్వరీ సకల భువనములకు అధిష్టాత్రి ఆ భువనేశ్వరీ కాబట్టి ఈ రోజు భువనేశ్వరిగా అమ్మవారిని అలంకరించి పూతారాధనలు జరుపడం జరిగినది. ఈ భువనేశ్వరీ మాత అనుగ్రహం వలన అమ్మవారిని ఈ భువనేశ్వరీ రూపంలో ఆరాధించడం వలన సకల భువనములను ఆరాధించిన పుణ్యం కలుగుతుంది, సకలైశ్వరాలు మనకు కలుగుతాయి. సర్వప్రపంచ నిర్మాత్రి ఆవిడ. కాబట్టి సమస్తమైన ప్రపంచలో ఈ భువనేశ్వరీ భక్తులకు ఎక్కడా ఏ లోటు లేకుండా చేస్తుంది. ఈ రోజు అమ్మవారికి గంధోత్సవం నిర్వహించారు. "గంధవతీ వృథివీ" అని పృథ్వీ తత్వం గంధానికి ఈ గంధోత్సవాన్ని అమ్మవారికి మనం జరుపడం వలన అమ్మవారి భక్తులకు భూములు, వ్యవసాయక భూములు, గృహాలు, సమస్తమైనభూ సంబంధమైన ఆస్తిపాస్తులుసమకూరుతాయి. భూసంబంధిత చికాకులు తొలగిపోతాయి సాయంకాలం సాలభంజిక సేవ నిర్వహించారు అమ్మవారు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి 18 మెట్లపై ఒక్కొక్క శక్తి అమ్మవారిని ప్రశ్నిస్తూంటే వాటికి అమ్మవారు సమాధానం చెప్తూ ఒకొక్క మెట్టు అధిరోహిస్తూ సమస్త బ్రహ్మాండాన్ని అధిరోహించింది. ఆ బ్రహ్మాండాన్ని అధిరోహించిన ఆ జగన్మాతను దర్శించడం వల్ల సకలైశ్వర్య సంపత్తి, సకల రోగ నివృత్తి రాజద్వారమునందు, రాజ కార్యములందు విజయప్రాప్తి కలుగుతుందని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. ఈ రోజు కార్యక్రమాలకు ఉభయదాతలుగా శ్రీ దొంతుల ప్రభాకర్ రెడ్డి- అనిత దంపతులు, శ్రీ నామిరెడ్డి విక్రమ్ రెడ్డి- చైతన్య దంపతులు కసిరెడ్డి సోమిరెడ్డి- కళావతి దంపతులు, మహేశ్వర్ రెడ్డి-గీతా దంపతులు వ్యవహరించారు. సాయంకాలం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలకు భక్తులకు ఎంతగానో అలరించాయి. భద్రకాళీ సేవాసమితివారు భక్తులకు జరిపిన అన్నదానం ప్రశంసాపాత్రమైంది.

ఈ రోజు అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో తెలంగాణా రాష్ట్ర ఉపముఖ్యమంతి సతీమణి నందిని భట్టి విక్రమార్క తదితరులున్నారు. ఆలయానికి విచ్చేసిన నందిని భట్టి విక్రమార్క కి ధర్మకర్త శ్రీ జారతి వెంకటేశ్వర్లు, ఆలయ ఈఓ శ్రీమతి రామల సునీత, శ్రీ భద్రకాళి శేషులు ఘనంగా స్వాగతం పలికారు. పూజానంతరం మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.

## ఓరుగల్లులో కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు

### బడుగు బలహీనవర్గాల స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ

### లయన్ డాక్టర్ ఆడెపు రవీందర్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతిని పురస్కరించుకొని అఖిల భారత పద్మశాలి సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు లయన్ డాక్టర్ ఆడెపు రవీందర్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బసవరాజు సారయ్య ఈగ మల్లేశం పాల్గొన్నారు గోపాల స్వామి టెంపుల్ ఏరియా కొత్తవాడలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లయన్ డాక్టర్ ఆడెపు రవీందర్ మాట్లాడుతూ పద్మశాలి ముద్దుబిడ్డ తెలంగాణ మలి, తొలిదశ ఉద్యమకారులు తెలంగాణ ఏర్పాటుకై తన మంత్రి పదవిని త్యాగం చేసినటువంటి త్యాగశీలి ఆ మహనీయుడు అని అన్నారు. ఆయన సామాజిక సంక్షేమం కోసం చేసిన అమూల్య కృషిని స్మరించుకోవాలని వడ్నాల నరేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్, జిల్లా గౌరవాధ్యక్షులు కుసుమ సతీష్ సిటీ గౌరవ అధ్యక్షులు గుండేటి నరేందర్ గారు , సెక్రటరీ గోరంట్ల రాజు, బేతి అశోక్, పొరపాటి సంపత్ మాస బత్తుల కుమారస్వామి ఎలగం చిన్న భద్రయ్య వంగరి సూర్యనారాయణ, బైరి శ్యామ్ డి ఎస్ మూర్తి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ రాంపెల్లి లింగమూర్తి, డివిజన్ నాయకులు, కులబాంధవులు తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్లో ఉపాధి శిక్షణ విభాగంలో నిర్మించిన అధునాత సాంకేతిక కేంద్రాలని ప్రారంభించిన వరంగల్ ఎంపీ కడియం కావ్య

వరంగల్ బ్యూరో నిలగిరి వార్త.

హన్మకొండ జిల్లా, ములుగు క్రాస్ రోడ్ లోని ప్రభుత్వ ఐటీఐ లో నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వం ఉపాధి శిక్షణ విభాగంలో భాగంగా కాజీపేట, హన్మకొండ, వరంగల్ లలో నిర్మించిన అధునాతన సాంకేతిక కేంద్రాన్ని స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు.

ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఐటీఐలను పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఆధునికీకరించి, విద్యార్థులకు ఉపాధి కల్పించే కోర్సులను అందించేందుకు ఆధునిక టెక్నాలజీ సెంటర్లు(ఏటీసీ) పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి భవిష్యత్తు దిశగా ముందుకు సాగాలంటే స్కిల్ డెవలప్మెంట్ కీలకమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. మన దేశంలో మ్యాన్ పవర్ అధికంగా ఉండగా ఇతర దేశాల్లో కొరత ఉందని, నైపుణ్యాలు సాధించిన వారికి విదేశాల్లో విస్తృత అవకాశాలు లభిస్తున్నాయి అని ఎంపీ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో రాష్ట్రవ్యాప్తంగా 65 ఏటీసీ సెంటర్లను ప్రారంభించామని ఎంపీ వివరించారు. 1959లో నిర్మితమైన ఐటీఐ భవనం శిథిలావస్థకు చేరుకుందని, త్వరలోనే కొత్త ఐటీఐ భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కళాశాల అవసరాలు, సౌకర్యాల కోసం ప్రతిపాదనలు ఇస్తే వాటి అభివృద్ధికి కృషి చేస్తానని డాక్టర్ కడియం కావ్య తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ సూచించారు.



## వాకింగ్ చేయడానికి అనువుగా ఏర్పాట్లు చేయండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### పూర్తి చేసిన స్మార్ట్ సిటీ అభివృద్ధి పనుల పరిశీలన

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వడ్డేపల్లి బండ్ పై వాకింగ్ చేయడానికి అనువుగా ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం స్మార్ట్ సిటీ పనుల పరిశీలనలో భాగం గా వడ్డేపల్లి భద్రకాళి బండ్ లపై కొనసాగుతున్న స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులతో పాటు వరంగల్ పరిధి పోతన నగర్ స్మశాన వాటికలో క్షేత్ర స్థాయిలో సందర్శించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసు కొని సమర్ధవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.

ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటికే పూర్తి చేసిన స్మార్ట్ సిటీ పనుల పరిశీలన తో పాటు మరికొన్ని మిగిలిపోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని వడ్డేపల్లి బండ్ పైన పార్కింగ్ టైల్స్ ఏర్పాటు తో పాటు గ్రావెల్ ఫిల్లింగ్ ను చేపట్టాలని కమిషనర్ అధికారులకు సూచించారు. పోతన నగర్ శ్మశాన వాటికలో పూర్తి చేసిన అభివృద్ధి పనులను ఈ సందర్భం గా కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎస్ ఈ మహేందర్ ఈ ఈ రవికుమార్ స్మార్ట్ సిటీ పి ఎం సి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబ సభ్యులతో కలిసి కనకదుర్గమ్మను దర్శించుకున్న ఎంపీ రవిచంద్ర

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీ, కూతురు డాక్టర్ గంగుల గంగాభవాని,మనవళ్లు సనవ్, సౌరవ్ తదితరులతో కలిసి విజయవాడ కనకదుర్గమ్మ ఆలయాన్ని సందర్శించారు. దసరా శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా ఎంపీ రవిచంద్ర కుటుంబ సభ్యులతో కలిసి శనివారం రాత్రి విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు, వారి కూతురు గంగాభవాని, మనవళ్లు సనవ్, సౌరవ్ తదితరులకు ఆలయ కమిటీ ఛైర్మన్, ప్రధాన అర్చకులు సాదర స్వాగతం పలికారు. వారు గర్భాలయాన్ని దర్శించుకుని తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు ఎంపీ రవిచంద్రను కండువాతో సత్కరించి,ఆయనతో పాటు కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలు పలికారు,శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల తీర్థ ప్రసాదాలు అందించారు ఎంపీ రవిచంద్ర కొత్తగా నియమితులైన ఆలయ కమిటీ ఛైర్మన్ ను శాలువాతో సత్కరించారు. ఎంపీ వద్దిరాజుతో పాటు బీఆర్ఎస్ నాయకులు జెన్నాయికోడే జగన్మోహన్, జెన్నాయికోడే చంద్రశేఖర్ తదితరులు కనకదుర్గమ్మను దర్శించుకున్నారు,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# తెలంగాణ సాధనలో అలుపెరగని పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, సెప్టెంబర్ 27:**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు అవిరళ కృషి చేసిన అలుపెరగని పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. స్థానిక లకారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ పాల్గొని, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జీవితంలో అనేక గొప్ప కార్యక్రమాలు చేసి మనకు మార్గదర్శకంగా నిలిచిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, దేశ స్వాతంత్ర్య పోరాటం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటంలో సైతం కొండా లక్ష్మణ్ బాపూజీ పాల్గొన్నారని, 3 గొప్ప ఉద్యమాలలో పాల్గొన్న గొప్ప చరిత్ర ఆయనకు ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నిరంతరం శ్రమించిన మహనీయుల జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రం స్వరాష్ట్రంగా ఆవిర్భవించి ప్రగతిపయనంలో కొనసాగుతుండడంతో కొండా లక్ష్మణ్ బాపూజీ ఆత్మకు శాంతి చేకూరుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవితంలో సమాజ శ్రేయస్సు కోసం అనేక త్యాగాలు చేశారని, ఆ స్పూర్తి మనమంతా తీసుకొని ముందుకు సాగాలని, వారు చేసిన పనులను ప్రజలలోకి విస్తృతంగా తీసుకొని వెళ్లాలని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ స్పూర్తితో ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను విజయవంతంగా అమలుచేయాలని అన్నారు. అంతకు ముందు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని వివిధ సంఘాల ప్రతినిధులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి జి. జ్యోతి, పద్మశాలి కులసంఘ నాయకులు, బిసి కుల సంఘ నాయకులు



చిలకమర్రి శ్రీనివాసబాబు, బొమ్మరాజేశ్వర రావు, జిల్లా లక్ష్మినారాయణ, పెండెం జనార్ధన్, వెలిగేటి చంద్ర మోహన్, బండారు శ్రీను, దుస్సా సత్యనారాయణ, కోరుపల్లి సత్యనారాయణ, పులిపాటి సంపత్ కుమార్, చందా వీరభద్రం, గడ్డ సునీత, వింజమూరి సంధ్యారాణి, గజ్జెల్లి వెంకన్న, తాటి వెంకటేశ్వర్లు, లింగనబోయిన పుల్లారావు, మోడెపల్లి కృష్ణమాచారి, కత్తి నెహ్రూ గౌడ్, పెళ్లూరి విజయ్ కుమార్, కమర్తపు గోపాలరావు, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారులు, ఖమ్మం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయం సిబ్బంది, వసతిగృహ సంక్షేమ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డేర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఆయుధ పూజ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 27:**

నవరాత్రుల శుభసందర్భంగా దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ కళాశాలలో ఆయుధ పూజను ఆచార సంప్రదాయాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బందికి నూతన వస్త్రాలను పంపిణీ చేయడం విశేషం. కళాశాల ప్రిన్సిపాల్ మరియు దరిపల్లి విద్యాసంస్థల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఆయుధ పూజను నిర్వహించడం మా అదృష్టంగా భావిస్తున్నాం. ఉద్యోగులకు నూతన వస్త్రాలు అందజేయడం మా కుటుంబ స్పూర్తిని, బంధాన్ని మరింత బలపరుస్తుంది" అని అన్నారు. కార్యక్రమంలో కరెస్పాండెంట్ దరిపల్లి స్వాతి, వైస్ ప్రిన్సిపాల్ చైతన్య పాల్గొని సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల అభివృద్ధికి తోడ్పడుతున్న విభాగాధిపతులు ఏవో చిరంజీవి, ప్రియాంక, మానసరాజ్, నవీన్, శ్రీనివాస్, రవికుమార్, పుల్లయ్య, వెంకట్రావు, ప్రసన్న లక్ష్మీ, ప్రవీణ్, సాదిక్, రహమతి, శ్రావణి తదితరులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. పూజ అనంతరం విద్యార్థులు, సిబ్బందితో కలిసి పండుగ వాతావరణంలో కళాశాల ఆవరణ ఆనందోత్సాహాలతో మార్మోగింది.



# వరంగల్ మండల రేషన్ డీలర్ల సంఘం ఎన్నికలకు రెండు నామినేషన్లు

**అధ్యక్ష పదవికి గజ్జి గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి పదవికి కుసుమ రాజేందర్ ల నామినేషన్లునేడు ఇన్నర్ వీల్ క్లబ్ లో ఎన్నికలు**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని వరంగల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఎన్నికలలో భాగంగా అధ్యక్ష పదవి కోసం గజ్జి.గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి పదవి కోసం కుసుమ రాజేందర్ ఇరువురు శనివారం తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఈనెల 28న ఆదివారం జరగ వలసిన రేషన్ డీలర్స్ ఎన్నికలకు ఎలెక్షన్ కోఆర్డినేటర్ మందా మహేందర్ కు నామినేషన్ పత్రాలను సమర్పించారు. వరంగల్ నగరంలోని కొత్తవాడ ఇన్నర్ వీల్ క్లబ్బులో ఎలక్షన్స్ ఉన్నట్లు ఎలక్షన్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్స్ మిత్రులు సీనియర్ డీలర్స్ గోపాల్ రావు , కొమురయ్య , లక్ష్మణ్ , సాంబయ్య, .రాజేందర్ .యాదగిరి, సాగర్. భద్రయ్య, శ్రీకాంత్, నారాయణ, రాజ్ కుమార్, షబ్బీర్,. సాంబయ్య మొదలగు వారు పాల్గొన్నారు.



# పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ లక్ష్యం

**- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన పరకాల శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఆత్మకూరు, దామర, నడి కూడా, పరకాల టౌన్ మండలాలకు చెందిన 111మంది అర్హులైన లబ్ధిదారులకు1కోటి11 లక్షల12826 రూ కళ్యాణ లక్ష్మ షాది ముబారక్ చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొత్తం కళ్యాణ లక్ష్మి ద్వారా 2121 మందికి 21కోట్ల 23 లక్షల 4636 రూ చెక్కులను పంపిణీ చేశామని, అలాగే సీఎంఆర్ఎఫ్ ద్వారా 2112 మందికి 6 కోట్ల 89 లక్షల 20వేల రూపాయలను పంపిణీ చేశామని అన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.కళ్యాణ లక్ష్మి %ఢ% షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి వరంగా మారిందన్నారు.పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు ఆడపిల్లల పెళ్లి భారం తగ్గిందని పేర్కొన్నారు.గత ప్రభుత్వా నిర్లక్ష్యం వైఖరి వల్ల కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆలస్యం అయ్యాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సకాలంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందేలా కృషి చేస్తామని తెలిపారు.పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు.




# బీజేపీ మహిళ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు కాసు శిల్పా ఆధ్వర్యంలో ఈరోజు శివనగర్ లోని భక్త మార్కండేయ దేవాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించుకోవడం జరిగింది.

ఈ బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథిగా 23వ డివిజన్ కార్పొరేటర్ ఆడెపు స్వప్న పాల్గొన్నారు .అనంతరం ఎంతో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు జ్ఞాపకతో జిల్లా మహిళా మోర్చా ని అభినందించిన బిజెపి శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ. ఈ వేడుకల్లో వరంగల్ జిల్లా మహిళా మోర్చా ప్రతినిధులు మార్త ఉషారాణి, బండి సుజాత, టేకుమట్ల రేణుక, బైరి రాధిక, రాజేశ్వరి, కుసుమ. శైలజ, ఐతమ్ స్వరూప , నిహారిక, స్రవంతి, సుమతి సాగరిక, ఉమా, లత, తదితరులు ఎంతో ఉత్సాహంగా స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకలు నిర్వహించుకోవడం జరిగింది.ఈ బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను శివనగర్ మండల అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, బిజెపి జిల్లా నాయకులు బైరి శ్యాంసుందర్, మహిళమోర్చా ప్రభారీ రత్నం సతీష్ సా, జిల్లా కోశాధికారి కుచన క్రాంతి కుమార్, రమేష్ పర్యవేక్షించడం జరిగింది.



# 40వ డివిజన్ లోని కురుమవాడ దేవీ నవరాత్రుల వేడుకల్లో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వంటింటికి పరిమితమైన మహిళలు నేడు అన్ని రంగాలలో రాణిస్తూ భక్తి భావంతో దేవీ నవరాత్రుల ఉత్సవాలు మహిళలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. శనివారం రోజున ఉర్సులోని కురుమవాడలో అభ్యుదయ మహిళా కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దేవీ నవరాత్రుల ఉత్సవంలో కార్పొరేటర్ మరుపల్ల రవి పాల్గొని పూజలు నిర్వహించినారు నేడు ప్రజలలో భక్తి భావం బాగా పెరిగిందని దానికి తోడు సమాజానికి సేవ చేసే ఆలోచన ప్రతి ఒక్కరికి కలిగి ఉండాలన్నారు ఇట్టి పూజా కార్యక్రమంలో అర్చన కెంచ పద్మ నరిగే సరస్వతి వెంగళ సరిత వెంగళ మమత నీల మౌనిక కెంచ సుభద్ర బక్కి సుధాకర్ బక్కి సందీప్ నరిగె సదానందంలు ఉన్నారు.



# ప్రపంచ బధిరుల దినోత్సవం ను పురస్కరించుకొని , జిల్లా న్యాయసేవాధికార సంస్థ

**- వరంగల్ రంగశాయిపేట్, లెనిన్ నగర్ లో న్యాయ విజ్ఞాన సదస్సు**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శనివారం నగరంలోని 42 వ డివిజన్ పరిధిలోని లెనిన్ నగర్ కమిటీ హాల్ లో న్యాయ సేవ సేవాధికార సంస్థ నిర్వహించిన విజ్ఞాన సదస్సులో రెండవ అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి కుమారి హారిక ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.పూజ మాట్లాడుతూ "దేశం, జాతి, మతం, లింగ వివక్ష, ఇతర ప్రాధాన్యాలు, భేదాలు లేకుండా ప్రజలందరితో సమానంగా మానవ హక్కులు, గౌరవ మర్యాదలు ఒకేలా ఉండాలన్నది ఈ ప్రపంచ బధిరుల దినోత్సవ సిద్ధాంతం అని తెలిపారు. ప్రస్తుత ప్రపంచంలో బధిరులు అందరితో పోటీ పడుతున్నారు. ఒకప్పుడు సమాజంలో చులకనగా, హేళనగా చూడబడిన వీరు ప్రస్తుత రోజుల్లో వినికిడి విజ్ఞానం డెవలప్ కావడంతో సమాజంలో అందరితో సమానంగా గౌరవ, మర్యాదలు పొందుతున్నారు. చాలా మంది బధిరులు హాయిగా చదువుకుంటున్నారు.. కొంతమంది ఉద్యోగాలను సైతం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఇలాంటి బధిరుల తల్లిదండ్రులు అందరూ ఏకమై ఒక సంఘముగా ఏర్పాటై వారి హక్కుల సాధనకై కృషి చేయాలని కోరారు.

ప్రపంచవ్యాప్తంగా చెవిటి వారి సమస్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, సంకేత భాష నేర్చుకోవడానికి చెవిటి వారికి శిక్షణ ఇవ్వడం, మరియు ప్రజలతో వారి సామాజిక సంబంధాలను మెరుగుపర్చడానికి దాని ప్రయోజనాన్ని అర్థం చేసుకోవడం, అలాంటి వారికి సాధారణ వ్యక్తిలా జీవించడానికి ఎక్కువ అవకాశాలు కల్పించడం ప్రపంచ బధిరుల దినోత్సవ యొక్క సిద్దాంతాలు గా తెలియజేశారు. బధిరులు ఎదుర్కొంటున్న సమస్యలను న్యాయ సేవాధికార సంస్థసంస్థలకు వివరించినప్పుడు పరిష్కరంచే దిశగా చర్యలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెండవ అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి కుమారి హారిక, అసిస్టెంట్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ రజిని పాల్గొన్నారు.




# హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమించిన ప్రముఖ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఈ సందర్భంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. స్వాతంత్ర్య, ప్రత్యేక తెలంగాణ ఉద్యమాల్లో పాల్గొన్న ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. దేశానికి బాపూజీ మహాత్మా గాంధీ అని, తెలంగాణ కు బాపూజీ కొండా లక్ష్మణ్ అని పేర్కొన్నారు. ఎన్నో దశాబ్దాల తరువాత బీసీ కులగణనకు రాష్ట్రంలో నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ బీసీలకు 42% రిజర్వేషన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం ఆమోదించిందన్నారు. బీసీలకు ప్రభుత్వం ఎలాంటి ఉందని, ప్రభుత్వానికి అండగా బీసీలు అండగా నిలవాలని పేర్కొన్నారు. బీసి భవన్, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటు కు ప్రతిపాదనలిస్తే ఎమ్మెల్యే తో కలిసి వాటి ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చందా మల్లయ్య, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, ఇతర శాఖల అధికారులతో పాటు పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు చంద మల్లయ్య, నాయకులు గడ్డం కేశవమూర్తి, శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ దుర్గా మల్లేశ్వర దేవస్థానం లో శరన్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆరోవ రోజు శ్రీ లలిత త్రిపుర సుందరి అలంకరణలో పూజలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 6వ రోజు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకారం లో దర్శనం ఇస్తున్న దుర్గా దేవి. వేల సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు భక్తులకు అనుగుణంగా ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేసి ఇలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేశారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన జనసేన రాజు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

విజయరామరాజుపేట, వడ్డాది గ్రామాల వద్ద గల శిథిలం అయిన వంతెలను ఆనుకుని ఉన్న కాజ్వేలను వెంటనే పటిష్ట పరచాలనీ, ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని జనసేన పార్టీ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు మండిపడ్డారు. శనివారం విజయరామరాజుపేట గ్రామం వద్ద గల తాచేరు నది ప్రవాహంలో పడి గ్రామానికి చెందిన 13 ఏళ్ల బాలుడు ఆడారి రోహిత్ , అలాగే వడ్డాది గ్రామానికి చెందిన రైతు కాళ్ళ సుబ్బారావు చనిపోవడం జరిగింది. వారి కుటుంబాలను చోడవరం జనసేన పార్టీ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. వడ్డాది గ్రామానికి చెందిన జనసేన పార్టీకి అభిమాని అయిన రైతు కాళ్ళ సుబ్బారావు భార్యని వారి కుటుంబసభ్యులను రాజు ఓదార్చారు.అలాగే విజయరామరాజుపేట గ్రామానికి చెందిన ఆడారి గోపి కుమారుడు ఆడారి రోహిత్ ఎనిమిదవ తరగతి చదువుతూ దురదృష్టశాత్తు నదిలో పడి చనిపోవడం పోవడం తీవ్ర బాధాకరమని వారి తల్లిదండ్రులను ఓదార్చుతూ తాను మానసికంగా చాలా వేదనకు గురగుతున్నాని అంటూ రాజు కన్నీళ్ల పర్యంతం అయ్యారు. రోహిత్ కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఈ రెండు కుటుంబాలకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వ దృష్టి తీసుకువెళ్లి వారికి సహాయం చేయడానికి ప్రయత్నిస్తానని రాజు తెలియజేశారు.తదుపరి విజయరామరాజుపేట వద్ద ధ్వంసమైన కాజ్వే ని రాజు పార్టీ నాయకులుతో కలసి పరిశీలించారు. అక్కడ ప్రజలు తాముఎదుర్కొంటున్న బాధలను రాజుతో మొరపెట్టుకున్నారు. తదుపరి రాజు మీడియాతో మాట్లాడుతూ ఈ కాజ్వే ధ్వంసం అవడం వల్ల చోడవరం నుంచి వడ్డాది, నర్సీపట్నంకు ప్రయాణ సౌకర్యం పూర్తిగా ఆగిపోవడంతో పాటు ఏజెన్సీ జిల్లా కేంద్రం అయిన పాడేరుకు వెళ్లడానికి కూడా ప్రయాణికులకు రహదారి సౌకర్యం లేకుండా పోయిందని కేవలం 20 మీటర్ల రహదారి శిథిలం అవడం వలన 20 కిలోమీటర్లు చుట్టుపక్కల గ్రామాల నుంచి ఇరుకైన రోడ్ల గుండా ప్రయాణిస్తూ ప్రయాణికులు పడుతున్న పడుతున్న బాధలు వర్ణనాతీతమని ఈ రోడ్డును తక్షణమే నిర్మించమని పలుమార్లు అడుగుతున్నా స్పందించని అధికారుల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

ఎప్పుడు అధికారులని అడుగుతున్నా రకరకాల కారణాలు చెప్పడం జరుగుతుంది కానీ ఈ సమస్యని పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవడం లేదని ఈరోజు ఇక్కడ ఇద్దరు





చనిపోవడం తనని తీవ్రంగా మానసిక వేదనకు గురి చేస్తుందని చనిపోయిన చిన్నారి బాలుడు కుటుంబాన్ని చూస్తే ఇంత కష్టం ఏ కుటుంబానికి రాకూడదని, వ్యక్తిగతంగా తాను చాలా మనోవేదనకు గురవుతున్నానని అన్నారు.సత్వరమే ఈ రోడ్డుని నిర్మించకపోతే జనసేన పార్టీ ఆధ్వర్యంలో తాత్కాలికంగా ఈ రోడ్డును నిర్మిస్తామని ఆయన అధికారులకు హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దాడి సూరి నాగేశ్వరరావు , దొండ సాయి సయ్యపరెడ్డి నవీన్, ఎడ్ల రామ్మూర్తి , కర్రి తమ్ముడు నాయుడు , తుమ్మపా

# ఘనంగా మాజీ మంత్రి బలిరెడ్డి ఆరవ వర్ధంతి

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం పిఎస్ పేట గ్రామానికి చెందిన మాజీ మంత్రి వైసిపి సీనియర్ నాయకుడు కీ.శే. బలిరెడ్డి సత్యారావు ఆరవ వర్ధంతిని పి.ఎస్ పేటలో నిర్వహించారు. వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు దివంగత నేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



# కొవ్వూరు సొసైటీ మహాజన సభ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు సొసైటీ లో తీసుకున్న రుణాలు అన్ని సకాలంలో చెల్లించి సొసైటీ అభివృద్ధి బాటలో తీసుకు వెళ్లేందుకు సభ్యులు సహకరించాలని సొసైటీ అధ్యక్షులు చావ రామకృష్ణ శ్రీనివాస్ అన్నారు

ఆరికరేవుల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో శనివారం జరిగిన మహాజన సభ సమావేశము నిర్వహించారు ఈ కార్యక్రమం అధ్యక్షులు చావ రామకృష్ణ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ముందుగా రైతులకు మొక్కలు పంపిణీ చేశారు. రైతులకు సొసైటీ కి వస్తున్న ఆదాయ వ్యయాలు గురించి రైతులకు తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన ప్రశ్నలకు సొసైటీ అధ్యక్షులు చావా రామకృష్ణ శ్రీనివాస్ వివరణ ఇచ్చారు సొసైటీ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి రైతు సొసైటీ అభివృద్ధికి పాటుపడాలని రైతులకు అందుబాటులో యూరియా ఉందని 2024 -2025 సంవత్సరంనకు నికర లాభని సభ్యులకు పంపిణీ చేశామన్నారు ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు మాకిన రామకృష్ణ, దాసరి కృష్ణ నీటి సంఘం అధ్యక్షులు గురిజాల సురేష్ ఆరికరేవలా ఎంపీటీసీ అల్లు వెంకటరమణ కొవ్వూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వట్టికూటి వెంకటేశ్వరరావు మండల వ్యవసాయ అధికారి గంగాధర్ సొసైటీ సెక్రెటరీ చావ ప్రసాద్ ఆరికిరేవుల, కుమారదేవం చిడిపి గ్రామ రైతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.




# కొవ్వూరు పురపాలక సమావేశం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పురపాలక సంఘం సాధారణ సమావేశం సోమవారం నిర్వహిస్తున్నట్టు చైర్ పర్సన్ భావన రత్నకుమారి తెలిపారు ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని కౌన్సిలర్ సభ్యులు అన్ని విభాగాల అధికారులు సమావేశానికి హాజరు కావాలని ఆమె కోరారు.



# సామూహిక కుంకుమ పూజలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడి వద్ద దేవీ నవరాత్రుల భాగంగా దసరా మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.దానిలో భాగంగా సుబ్రమణ్య స్వామి గుడి వద్ద అమ్మవారి సామూహిక కుంకుమపూజ నిర్వహించారు.అధికసంఖ్యలో మహిళలు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని కుంకుమ పూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవీనవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు బొర్రా వెంకటేష్,గుర్రాల సత్యనారాయణ,సిద్ధన జయకృష్ణ,నామా దొరబాబు, మండిగ అయ్యప్ప పాల్గొన్నారు.



# కళాశాల ల భవనాలకు నిధులు మంజూరు చేయాలి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు నియోజకవర్గం లో కొవ్వూరు, వేగేశ్వరపురం, చాగల్లు లో ఉన్న జూనియర్ కాలేజీలకు నూతన భవనాలు ఏర్పాటు చేయాలని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అసెంబ్లీలో మాట్లాడారు.ఆంధ్రప్రదేశ్ వర్షాకాల సమావేశాలు సభలో పాల్గొన్న శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు శనివారం అసెంబ్లీలో మాట్లాడుతూ కొవ్వూరు నియోజకవర్గం లో కొవ్వూరు, వేగేశ్వరపురం, చాగల్లు లో వున్న జూనియర్ కాలేజీలు సిదిలావస్థకు చేరుకుని అద్వాన్నంగా వున్న కారణంగా కొంత వరకు ప్యాచ్ వర్కులు%శ్రీ% చేసియున్నాము. కానీ తర్వాత అవి ఎక్కువ కాలం ఉండదు కాబట్టి నూతన భవనాలు నిర్మించాలని మరియు బీసీ బాలురు, బాలికలకు హాస్టల్ లు నిర్మించాలని కోరారు.




# వంతెన ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలి

**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 27 నీలగిరి వార్త**

కలుగొట్ల రోడ్ లో పొంగిపొర్లుతున్న జీర్ జీర బండ వంకను పరిశీలించిన టిడిపి నేత కదిరికోట ఆదెన్న గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎమ్మిగనూరు పట్టణంలో కలుగొట్ల రోడ్డు నందు గల "జీర్ జీర బండ వంక" పొంగిపొర్లుతుండడంతో రాకపోకలకు ఇబ్బంది కలిగింది. దీంతో డా.బాబూ జగ్జీవన్ రామ్ కాలనీ వాసులు సమస్యను టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న గారి దృష్టికి తేవడంతో ఆయన శనివారం వంక ప్రవాహాన్ని స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ సమస్య చాలా ఏళ్లుగా ఉందని, వంక వంతెనను ఎత్తు పెంచి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. భారీ వర్షాలకు వంక పొంగిపొర్లుతుండడంతో ప్రజలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలగడమే కాకుండా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ కాలనీ న్యూ ఎస్సీ కాలనీలో వంక ప్రక్కన ఉండే ఇళ్లలోకి నీరు చేరే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ వంక ప్రవాహాన్ని సంబంధిత అధికారులు పరిశీలించి వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ టిడిపి సీనియర్ నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేని, మరియు జగతాప్ జై పాల్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పంటకోత ప్రయోగాలపై ట్రైనింగ్

**మార్కాపురం సెప్టెంబర్ 27 నీలగిరి వార్తా ప్రతినిధి :**

మార్కాపురం సబ్ డివిజన్లో ఉన్నటువంటి ఐదు మండలాల ( పెద్దారవీడు, మార్కాపురం, తర్లపాడు, కంభం, అర్ధవీడు) గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులకు పంటకోత ప్రయోగాలపై ట్రైనింగ్ నిర్వహించడం జరిగింది. ఈ ట్రైనింగ్ లో డి వై స్ ఓ చెంచు రెడ్డి మాట్లాడుతూ పంట కోత ప్రయోగాలు ఇన్సూరెన్స్ లో చాలా ప్రాముఖ్యత వహిస్తుంది. పంట కోత సమయంలో రావడానికి ఏ ప్రయోగాలు చేయాలో వివరించడం జరిగింది. అలాగే గత ఐదు సంవత్సరాల నుండి డేటాను తీసుకొని యావరేజ్ గా ఇల్డ్ ఎంత వచ్చిందో చూసుకొని వేస్తారు. ఏ డి ఏ బాలాజీ నాయక్ గమాట్లాడుతూ ప్రతి ఒక్క గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు పంట కొత్త సమయంలో క్రాప్ కటింగ్ ఎక్స్పెరిమెంట్ యాప్ లో ఇచ్చిన అన్ని కాలమ్స్ ను ఫిల్ అప్ చేయాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఈ పంటను త్వరగా చేయాలని. పొలాల్లో దండోరి వేపించి రైతులకి చెప్పాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈడీఏ బాలాజీ నాయక్ , డి వై స్ ఓ చించు రెడ్డి, మండల వ్యవసాయ అధికారులు అయినటువంటి లక్ష్మీనారాయణ, బుజ్జి బాయి, జోష్ణ దేవి, శివగంగ ప్రసాద్, మార్కాపురం టెక్నికల్ ఏవో ప్రసన్న రంగ లక్ష్మి , ఏఎస్ఓ సాహెబ్ పీర్ పాల్గొనడం జరిగింది.







# పేద కుటుంబానికి తన సొంత ఖర్చులతో నిఖా (పెండ్లి

**మార్కాపురం సెప్టెంబర్ 27 నీలగిరి వార్త ప్రతినిధి:**

మార్కాపురం పేద ముస్లిం కుటుంబానికి చెందిన.పేద ఇంటి బిడ్డ పై మమకారంతో సొంత బిడ్డగా భావించి తన వంతు ఆర్థిక సహకారంతొ బిజెపి మైనార్టీ మోర్చా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ షేక్ షబానా నిఖా చేశారు.మనిషి ఆర్థికంగా ఎదగడం ఒక ఎత్తు అయితే పేదలను ఆర్థికంగా ఆదుకోవడం మరో ఎత్తు. ఈ నేపథ్యంలో ప్రకాశం జిల్లాకె మార్కాపురం పట్టణంలోని నిరుపేద మైనార్టీ కుటుంబంలో బిడ్డ వివాహం చేయుటకు ఆర్థిక స్తోమత లేక పలువురుని ఆశ్రయించగా ఎవరు ముందుకు రాకపోవడంతో విషయం తెలుసుకున్న బిజెపి మైనార్టీ మోర్చా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ షేక్ షబానా స్పందించారు. మీకు నేనున్నాను అంటూ భరోసా కల్పించి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆ నిరుపేద కుటుంబంలోని ఆ బిడ్డకు తన సొంత ఖర్చుతో నిఖా చేశారు. ఓ తల్లిగా మహిళగా దాతృత్వంతో ముందుకు రావడంతో పలువురు ఆమెదాతృత్వానికిప్రశంసిస్తున్నారు. పట్టణంలోని జగదీశ్వరి థియేటర్ సమీపంలో గల ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నందు నిఖా చేశారు. ఈ సందర్భంగా షబానా మాట్లాడుతూ తండ్రి పక్షవాతంతో తల్లి కూలికి వెళ్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబానికి అండగా నేను నా వంతు ఆర్థిక సహాయంతో నిఖా చేయడం జరిగిందని అన్నారు. పేపర్లలో టీవీలలో ఫేమస్ అవ్వాలనే కోరికతో కాకుండా నన్ను చూసి ఇంకొంతమంది మరి కొంతమందికి సహాయం చేస్తారని సంకల్పంతో నేను మీడియాతో మాట్లాడడం జరిగిందని అన్నారు.అనంతరం తల్లిదండ్రులు కృతజ్ఞతగా షేక్ షబానాను సత్కరించారు.



# 16న ప్రధాని మోడీ రాక కర్నూలులో జిఎస్టీపై ర్యాలీ

**అమరావతి,సెప్టెంబర్27నీలగిరి వార్త ప్రతినిధి:**

ప్రధాని నరేంద్ర మోదీ అక్టోబర్ 16న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రానున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఆయన పర్యటించనున్నారు. శ్రీశైలం మల్లికార్జునస్వామిని ఆయన దర్శించుకోనున్నారు. కర్నూలులో మోదీతో కలిసి కూటమి నేతల రోడ్‌షో ఉండనుంది. జీఎస్టీ సంస్కరణలపై మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ మేరకు మోదీ పర్యటన వివరాలను మంత్రి నారా లోకేశ్ శాసనమండలి లాబీలో మంత్రులు, ఎమ్మెల్సీల వద్ద ప్రస్తావించారు.

# నరక కూపంగా సంక్షేమ హాస్టళ్లు

## పదేళ్లుగా పట్టించుకోని బిఆర్ఎస్

## ఇప్పుడే సమస్యలు అంటూ విమర్శలు

**హైదరాబాద్,సెప్టెంబర్27నీలగిరివార్త: ప్రతినిధి.**

జ్వరాల భయంతో హాస్టళ్లు వణికిపోతున్నాయి. కల్తీ ఆహారం కూడా కలవర పెడుతోంది. ఇకపోతే హాస్టళ్లలో ఉండేలా పరిస్థితులు లేవని దారుణ పరిస్థితులను కళ్లకు అద్దం పడుతున్నాయి. పదేళ్ల పాటు హాస్టళ్లను సంస్కరించామని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ నేతలు దీనిపై కళ్లు తెరవాలి. ఇప్పుడే హాస్ళ్లలో సమస్యలు లేవు. అయితే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తరవాత వీటిని సంస్కరించలేదు. వాటి మానాన వాటిని వదిలేశారు. ఆర్భాటపు ప్రకటనలతో ప్రజలను మభ్య పెట్టారు. సన్న బియ్యం సరఫరా పేరుతో కొన్ని రోజులు ఆర్భాటం చేశారు. అయితే సమస్యలన్నింటికి ..ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కారణమంటూ చేస్తున్న విమర్శలు వారి కుసంస్కారానికి నిదర్శనంగా చూడాలి. అన్ని రంగాలను విస్మరించినట్లుగానే వసతి గృహాలను కూడా పదేళ్లుగా పక్కన పెట్టేశారు. హాస్టళ్లలో వసతులు, పరిస్థితులు బాగులేక విద్యార్థులు ఇంటిబాట పడుతున్నారు. ఇటీవలకాలంలో హాస్టళ్లలో విద్యార్థులు మృతి చెందడం అధికారులు, ప్రజాప్రతినిధులను కలవరానికి గురిచేస్తోంది. సీజనల్ వ్యాధుల ముప్పును తప్పించుకునేందుకు పలుచోట్ల వైద్యశాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటు న్నప్పటికీ పూర్తిస్థాయిలో అదుపులోకి రావడంలేదు. హాస్టళ్లలో కొన్నిచోట్ల మురుగునీరు పారుతోంది. మరికొన్ని చోట్ల డంప్‌యార్డులు, పారిశుధ్య సమస్య, ఇతర ఇబ్బందులుంటున్నాయి. ఇటీవల వర్షాలతో ఒక్కసారిగా దోమలు, ఈగలు ప్రబలడంతో జ్వరాల మోత మోగుతోంది. తలనొప్పి, కడుపునొప్పి, జ్వరం, జలుబు, దగ్గు, బాడీ పెయిన్స్, అలసట తదితరసమస్యలతోనే విద్యార్థులు బాధపడుతున్నారు. గిరిజన, సాంఘిక సంక్షేమ, మైనార్టీ, ఎంజేపీ, కస్తూర్బా, ఆదర్శ, జూనియర్, డిగ్రీ కళాశాలలతోపాటు ఇతర అన్ని గురుకులాల్లో అనేక ఇబ్బందులు ఉన్నాయనే ఆరోపణలున్నాయి. ఈ విద్యాసంస్థల్లో వేలాది మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరిలో అనేకమంది సీజనల్‌వ్యాధులబారిన పడుతున్నా యంత్రాంగం ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోవడం లేదు. హాస్టళ్లలో సిబ్బంది విద్యార్థులకు మెనూప్రకారం భోజనం పెట్టకపోవడం శాపంగా మారుతోంది. కొన్నిచోట్ల కలుషిత ఆహారం వల్ల విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారు. కుళ్లిపోయిన కోడిగుడ్లు, నాణ్యతలేని ఆహారం అందిస్తూ అందిన కాడికి దోచుకుంటు న్నారు. సంబంధిత ఆహార సరఫరా కాంట్రాక్టర్లు, సిబ్బంది మిలాఖత్ కావడం అధికారులు పట్టించుకోక పోవడంతో ఇష్టారాజ్యంగా తయారైంది.

# 75 ఏళ్లునిండిన వారంతా పదవులకు దూరం

## పార్టీ పదవి నుంచి తప్పకున్న నారాయణ

## సిపిలో కీలకంగా వ్యవహరించిన నారాయణ

**హైదరాబాద్,సెప్టెంబర్27నీలగిరివార్త: ప్రతినిధి.**

సీపీఐ నారాయణ పార్టీలోని కీలక పదవుల నుంచి తప్పుకున్నారు. గత కొన్ని ఏళ్లుగా సీపీఐ జాతీయ కార్యదర్శిగా వ్యవహరిస్తున్న నారాయణ తన పదవి నుంచి రిటైర్మెంట్ తీసుకున్నారు. పంజాబ్- చండీగఢ్‌లో జరిగిన 25వ సీపీఐ మహాసభల్లో కీలక నిర్ణయాలు జరిగాయి. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజాను మినహాయించి, 75 ఏళ్లు నిండిన వాళ్లందరినీ తప్పించాలని నిర్ణయం తీసుకున్నారు. కొత్త వాళ్లకు అవకాశాలు ఇవ్వడం, యువతకు ప్రాధాన్యత ఇవ్వాలనే అంశాలపై గతంలో విజయవాడలో జరిగిన పార్టీ మహా సభల్లోనే ప్రధానంగా చర్చ జరిగింది. అమలులో కొంత ఆలస్యమైనా మొత్తానికి పంజాబ్ లో జరిగిన మహా సభల్లో కచ్చితంగా అమలు చేయాలని కామ్రేడ్లు అనుకున్నారు. దానికి అనుగుణంగానే 75 ఏళ్లు నిండిన వాళ్లందరినీ కీలక పదవుల నుంచి తప్పించారు.



సాధారణంగా జాతీయ కార్యవర్గ సభ్యులు, రాష్ట్రాల కార్యవర్గ సభ్యులు ముఖ్య నాయకులు అందరూ పార్టీకి సంబంధించినటు-వంటి భవిష్యత్తు కార్యాచరణపై, రాజకీయ అంశాలపై నిర్ణయాలు తీసుకుంటారు. అయితే, బయటి రాజకీయాలు కాకుండా పార్టీలో అంతర్గతంగా తలెత్తే సమస్యలను, వాటిని పరిష్కరించే పని కంట్రోల్ కమిషన్ చూస్తుంది. కంట్రోల్ కమిషన్ కు ఛైర్మన్, సెక్రెటరీ ఉంటారు. మొత్తం 9 మంది సభ్యులు ఈ కమిషన్ లో ఉంటారు. తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నారాయణ ఇక క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటారు. నారాయణ ప్రజా పోరాటాలతోనే కాదు, తన మాటల తూటాలతోను ప్రజల్లో, పత్రికల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. సీపీఐ నారాయణ, చికెన్ నారాయణ, అంతేకాదు ఇతర పార్టీలు నారాయణకు ఎన్నో బిరుదులు ఇచ్చాయి. ఎన్నో విమర్శలు కూడా చేశారు. కొన్నిసార్లు అయితే నోరు పారేసుకునే నారాయణ అని కూడా అతడ్ని కామెంట్ చేశారు. అయితే, సీపీఐ నారాయణ మాత్రం ఎప్పుడు తన శైలి మార్చుకోలేదు. ప్రజా సమస్యలపై, ప్రభుత్వాలపై తన మాటల తూటాలతో పేలుస్తూనే ఉండేవాడు. జాతీయ స్థాయిలో గత కొంతకాలంగా పని చేస్తున్న నారాయణ దేశవ్యాప్తంగా పార్టీ కార్యక్రమాలకు హాజరవుతున్న ఎక్కడ ఉన్నా సరే, ప్రతిరోజు కీలక అంశాలపై స్పందిస్తూనే ఉంటారు. అంతెందుకు ముఖ్యమంత్రులు, ప్రధాన మంత్రులు, గవర్నర్లు, రాష్ట్రపతులు ఇలా ఎవరిని సీపీఐ నారాయణ వదల్లేదు.

# హైదరాబాద్ వరద బాధితులకు అండ

## జనసేన కార్యకర్తలకు పవన్ ఆదేశం

**హైదరాబాద్,సెప్టెంబర్27నీలగిరివార్త: ప్రతినిధి.**

హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవాలని అభిమానులకు ఏపీ డిప్యూటీ- సీఎం, సినీనటుడు పవన్ కల్యాణ్ సూచించారు. జనసేన తెలంగాణ నాయకులు, శ్రేణులకు ఈమేరకు దిశానిర్దేశం చేశారు. వరద బాధితులకు ధైర్యం చెప్పి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. హైదరాబాద్ సహా తెలంగాణలో భారీవర్షాలు కురుస్తున్నాయని చెప్పారు. మూసీ వరద కారణంగా ఎంజీబీఎస్‌తో పాటు- పరిసరాలు నీటమునిగాయని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సహాయక చర్యలు చేపట్టిందని వివరించారు. ప్రభుత్వ సూచనలు, వాతావరణ హెచ్చరికలను ప్రజలు అనుసరించాలని సూచించారు



# ఎపి శాసనమండలి నిరవధిక వాయిదా

## పలు బిల్లులకు ఆమోదం తెలిపిన సభ

**అమరావతి,సెప్టెంబర్27నీలగిరివార్త: ప్రతినిధి.**

ఏపీ శాసనమండలి నిరవధికంగా వాయిదా పడింది. అంతకుముందు ఆరు బిల్లులకు ఆమోదం తెలిపింది. అంతర్జాతీయ వర్సిటీ- ఏర్పాటు బిల్లు-2025ను మండలి ఆమోదించింది. న్యాయవిద్య, పరిశోధన కోసం అమరావతిలో భారత అంతర్జాతీయ వర్సిటీ- ఏర్పాటు- చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఏపీ ప్రైవేటు- వర్సిటీల (స్థాపన, క్రమబద్ధీకర) చట్టం-2025, ఏపీ వర్సిటీ-ల సవరణ బిల్లు-2025ను శాసనమండలి ఆమోదించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కుష్టువ్యాధి అనే పదం తొలగించేందుకు చేసిన చట్టసవరణకు మండలి ఆమోదం తెలిపింది. ఏపీ వ్యవసాయభూమి చట్టం 2006 బిల్లు, ఏపీ పబ్లిక్ సర్వీసులకు నియామకాల నియంత్రణ, వేతన సరళీకరణ బిల్లు-2025, -టె-న్నిస్ క్రీడాకారుడు సాకేత్ సాయిని డిప్యూటీ- కలెక్టర్‌గా నియమించే ప్రతిపాదన కోసం చేసిన చట్టసవరణను సభ ఆమోదించింది. ఏపీ వస్తుసేవల పన్ను బిల్లు-2025కు శాసనమండలి ఆమోదం లభించింది. అనంతరం ఛైర్మన్ మోషేన్ రాజు శాసనమండలిని నివధిక వాయిదా వేశారు.

మాజీమంత్రి పెద్దిరెడ్డి కుటుంబంపై కక్షసాధింపు

# లిక్కర్ కేసులో కావలనే మిథున్ రెడ్డిపై కేసు

## -ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యాఖ్యలు దుర్మార్గం

## జైలులో మిథున్ రెడ్డిని పరామర్శించిన అమర్నాథ్

**రాజమండ్రి,సెప్టెంబర్27నీలగిరివార్త: ప్రతినిధి.**

కక్ష పూరితంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబాన్ని ఇబ్బంది పెట్టే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆరోపించారు.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలపై బురదజల్లే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో సంచలనంగా మారిన ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయి రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డిని ములాఖత్‌లో మాజీ మంత్రి అమర్నాథ్, విజయనగరం జడ్పీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కలిశారు.. ఆ తర్వాత మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేస్తున్నారని అన్నారు. ఇదే విధంగా ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేసి కక్ష పూరితంగా ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. కక్ష పూరితంగా పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఇబ్బంది పెట్టడానికి జరిగిన కుట్ర అని ఆరోపించారు. నేరస్తులను బయట విడిచిపెట్టి వారి చెప్పిన పేర్లతో సంబంధం లేని వ్యక్తులను జైల్లో పెడుతున్నారని మండిపడ్డారు. అక్కడ అడ్డా అన్నారు.. ఇక్కడ లిక్కర్ అన్నారు.. ఎందులోనూ అభియోగాలు నిరూపించలేకపోతున్నారని వ్యాఖ్యానించారు అమర్నాథ్.. మరోవైపు, హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటులు నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యలపై మండిపడ్డారు.. బాలకృష్ణ వ్యాఖ్యలపై చెలరేగిన దుమారాన్ని డైవర్ట్ చేయడానికి మరొక వైసీపీ నాయకుడు ఎవరో ఒకరిని అరెస్ట్ చేయడానికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ నడిపిస్తున్నాయని దుయ్యబట్టారు.. ఎంపీ మిథున్ రెడ్డికి.. ఉత్తరాంధ్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున అండగా ఉంటామని అన్నారు. మిథున్ రెడ్డి జైల్లో ధైర్యంగా ఉన్నారని, ఇటు-వంటి కుట్రలు, అక్రమ కేసులు పెట్టినా ధైర్యంగా ఎదుర్కొందామని చెప్తున్నారని అమర్నాథ్ అన్నారు. మిథున్ రెడ్డికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు సంపూర్ణంగా ఉందని తెలిపారు.



# కాఫీ గొడవతో చర్చలకు రాని సమస్యలు

## వైకాపా సభ్యుల తీరుపై మండిపడ్డ మంత్రి సంధ్యారాణి

**అమరావతి,సెప్టెంబర్27నీలగిరివార్త: ప్రతినిధి.**

ఏపీ శాసనమండలిలో కాఫీ రగడపై మహిళ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పందించారు. కాఫీ, టీల కోసం మండలిలో వైసీపీ దెబ్బలాడటం దౌర్భాగ్యమని మండిపడ్డారు. శాసనసభలో ప్రశ్నలకు వైసీపీకి అవకాశం ఉన్నా రావట్లేదని.. మండలికి వచ్చిన వారు కాఫీ, టీల కోసం దెబ్బలాడటం సిగ్గుచేటంటూ వ్యాఖ్యలు చేశారు. ఇవాళ వైసీపీ కాఫీ, టీ- కోసం చేసిన గొడవ వల్ల మండలిలో ప్రశ్నలే రాకుండా పోయాయని అన్నారు. ప్రభుత్వ భూములు సాగు చేస్తున్న ఎస్టీలకు పట్టాలు ఇచ్చే విలువైన ప్రశ్నకు వైసీపీ తమ కాఫీ గోలతో సభ ముందుకు రాకుండా చేశారని ఫైర్ అయ్యారు. వైసీపీ చంపిన చంద్రయ్య కొడుక్కి ఉద్యోగం ఇవ్వటాన్ని తప్పుపట్టటం దుర్మార్గమన్నారు. వివేకా కూతురు సునీతను వైసీపీ వదిలేసినట్లు-గా.. ప్రాణాలు కోల్పోయిన తమ కార్యకర్తల బిడ్డల్ని వదిలేయలేమని స్పష్టం చేశారు. 'వైసీపీ హయాంలో నేను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు నా హ్యాండ్ బ్యాగ్ మొత్తం తీసి తనిఖీ చేశారు. ఓ మహిళ సభ్యురాలి హ్యాండ్ బ్యాగ్ తనిఖీ చేయటం ప్రోటోకాలా అంటూ గుమ్మడి సంధ్యారాణి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా,శనివారం కాఫీ విషయంలో మండలిలో రగడ చోటు- చేసుకుంది. అసెంబ్లీకి ఒకలా... మండలిలో ఒకలా కాఫీలు, భోజనాలు ఇస్తున్నారంటూ వైసీపీ ఎమ్మెల్సీలు ఆందోళనకు దిగారు. అయితే దీనిపై మంత్రి పయ్యావు మాట్లాడుతూ శాసనసభ, మండలిలో కాఫీ, భోజనాల విషయంలో తేడా ఏం లేదని స్పష్టం చేశారు.

# అమ్మవారిని దర్శించుకున్న బాలయ్య

**విజయవాడ,సెప్టెంబర్27నీలగిరివార్త: ప్రతినిధి.**

దేశవ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. విజయవాడలోని దుర్గమ్మ ఆలయంలోనూ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఇంద్రకీలాద్రిపై ఆరోరోజు దుర్గమ్మ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ క్రమంలో సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, అందుకు దుర్గమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు- ఆయన తెలిపారు.

# కాత్యాయనీ దేవి దర్శనంతో శరన్నవరాత్రి ఉత్సవాలు

**వైభవంగామార్కాపురం, సెప్టెంబర్ 27 (నీలగిరివార్త): ప్రతినిధి.**

మార్కాపురం పదో వార్డులో విజయ థియేటర్ సమీపంలోని పెద్దమ్మ శ్రీ నాగేంద్ర కనకదుర్గమ్మ దేవస్థానంలో శరన్నవరాత్రుల ఆరో రోజు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అమ్మవారు కాత్యాయనీ దేవి అవతారంలో భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు. అర్చకుల ఆధ్వర్యంలో అభిషేకం, అలంకారం, నైవేద్యం, దీపారాధన విశేషంగా జరిగాయి. సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల కోలాటాలు ఆకట్టుకున్నాయి.







దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి, ఆలయాన్ని విద్యుత్ దీపాలతో, పుష్పాలతో అలంకరించారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కొరతపై అసెంబ్లీలో గట్టిగా గళమెత్తిన ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి

### ఇందిరమ్మ గృహాలు జగనన్న కాలనీలు షాదీ ఖానా నిర్మాణం సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలంటూ డిమాండ్

**మార్కాపురం, సెప్టెంబర్ 27,నీలగిరివార్త: ప్రతినిధి.**

మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణ రెడ్డి అసెంబ్లీలో ప్రాధాన్య అంశాలు లేవనెత్తారు 26, 27 సెప్టెంబర్ 2025 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో వెనుకబడిన పశ్చిమ ప్రకాశం మార్కాపురం డివిజన్ నందు తమ నియోజకవర్గానికి సంబంధించిన పలు ముఖ్యమైన సమస్యలను సభలో ప్రస్తావించారు.




ఇందిరమ్మ గృహాలకు మౌలిక సదుపాయాలపై అసెంబ్లీలో మాట్లాడుతూ, మార్కాపురం పట్టణంలోని ఇందిరమ్మ ఫేజ్-1 (2006-07లో 1384 గృహాలు), ఇందిరమ్మ ఫేజ్-2 (2008-09లో 880 గృహాలు) కలిపి మొత్తం 2229 గృహాలకు ఇప్పటికీని త్రాగునీరు, డ్రైనేజీ, కరెంటు వంటి మౌలిక సదుపాయాలు లేవని గుర్తు చేశారు.ఈ విషయమై గతంలో, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు మహిళా దినోత్సవం రోజు మార్కాపురం వచ్చిన సందర్భంగా, వివరాలు ఇచ్చినట్టు తెలిపారు. త్వరలో సంబంధిత మంత్రి దీనిపై చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.అదేవిదంగా 2013లో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి కంభం బస్టాండ్ వద్ద షాదీ ఖానాకు శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, గత ప్రభుత్వంలో ఈ ప్రాజెక్ట్ నిలిచిపోయిందని విమర్శించారు. కందుల నారాయణ రెడ్డి , జగనన్న కాలనీలు, లేఅవుట్లపై ప్రశ్న లేవనెత్తారు.మార్కాపురం పట్టణానికి సమీపంలోని 129 ఎకరాల వాగు పోరంబోకు భూములు, 84 ఎకరాల కొనుగోలు చేసిన భూములు జగనన్న కాలనీలకు కేటాయించబడ్డాయని,ఒక లేఅవుట్ పట్టణానికి 8 కిలోమీటర్లు, మరొకటి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని పేర్కొన్నారు.మొదటి దశలో 3732 ప్లాట్లకు 2300 గృహాలు, రెండో దశలో 3140 ప్లాట్లకు 240 గృహాలు మంజూరయ్యాయని, మొత్తంగా 4559 గృహాలు మంజూరైనప్పటికీ, ఎవరూ ఆ కాలనీల్లో ఉండేందుకు సుముఖంగా లేరని, ప్రజాధనం వృధా అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.మౌలిక సదుపాయాలు కల్పిస్తే మాత్రమే లబ్ధిదారులు చేరడానికి ముందుకు వస్తారని, తద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని సూచించారు.సభలో మాట్లాడే అవకాశం కల్పించిన స్పీకర్ కు కందుల నారాయణ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# మండలిలో కాఫీ రగడ

## -నాసిరకం కాఫీ ఇస్తున్నారన్న ఛైర్మన్

## -సభలో గొడవకు దిగిన వైకాపా సభ్యులు

**అమరావతి,సెప్టెంబర్ 27నీలగిరివార్త: ప్రతినిధి.**

ఏపీ శాసనమండలి సమావేశాల్లో కాఫీ విషయంలో రగడ చోటు చేసుకుంది. మండలిలో ఇచ్చే కాఫీకి, అసెంబ్లీలో ఇచ్చే కాఫీకి తేడా ఉంటోందని మండలి ఛైర్మన్ మోషేన్‌రాజు అభ్యంతరం వ్యక్తం చేశారు. శాసనసభలో, మండలిలో ఒకే రకమైన కాఫీ, భోజనాలు లేవంటూ వైసీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. దీనిపై శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. శాసనసభ, మండలిలో కాఫీ, భోజనాల విషయంలో తేడా ఎక్కడా లేదని వివరణ ఇచ్చారు. ఎక్కడైనా చిన్న పొరపాట్లు జరిగితే పునరావృతం కాకుండా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అయినప్పటికీ వైసీపీ సభ్యులు తమ ఆందోళనను కొనసాగించారు. ఈ విషయంపై సభలో చర్చ జరపాలంటూ వైసీపీ ఎమ్మెల్సీలు పట్టుబడుతూ సభను స్తంభింపచేశారు. సభలో తీవ్రమైన గందరగోళ పరిస్థితి నెలకొనడంతో ఛైర్మన్ సభను కొద్దిసేపు వాయిదా వేశారు. ఇదిలా ఉండగా... శనివారం ఉదయం శాసన మండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. సభ మొదలవగా ఛైర్మన్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. అయితే వైసీపీ సభ్యుల ఆందోళనతో ప్రశ్నోత్తరాలకు అంతరాయం ఏర్పడింది. ఛైర్మన్‌కు గౌరవం ఇవ్వాలంటూ వైసీపీ ఆందోళనకు దిగింది. ఛైర్మన్‌కు అవమానం అంటూ వైసీపీ సభ్యులు నల్ల కండువాలతో సభకు వచ్చారు . ఈ విషయంలో కల్పించుకున్న మంత్రి పయ్యావుల.. బ్రేక్ సమయంలో ఛైర్మన్ చాంబర్‌లో చర్చిద్దామని అన్నారు. అయితే ముందు చర్చలు జరిపిన తర్వాతే సభ జరుపుదామని విపక్షనేత బొత్స సత్యనారాయణ పట్టుబట్టారు. ఈ క్రమంలో కాసేపు సభలో రగడ చోటు చేసుకుంది.





# ఈ అవకాశం కలలో కూడా ఊహించలేదు

## కాంతారా చాప్టర్-1 నటి రుక్మిణీ వసంత్

'కాంతార చాప్టర్ 1'లో నటించే అవకాశం వస్తుందని నేను కలలో కూడా ఊహించలేదని నటి రుక్మిణీ వసంత్ అన్నారు. 'కాంతార చాప్టర్ 1'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటి రుక్మిణి వసంత్. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రం అక్టోబర్ 1న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు. నేను నటించిన 'సప్తసాగరాలు దాటి', 'ఏస్' చిత్రాలను రిషబ్ శెట్టి చూశారు. వాటి ప్రీమియర్స్‌కు వచ్చి నా నటనను మెచ్చుకున్నారు. ఇదంతా ఆయన నా ప్రీమియర్స్ చూసి ఇందులో ఛాన్స్ ఇచ్చారని నేను భావిస్తున్నా. కాంతార టీ-మ్ నాకు ఫోన్ చేసి ఇందులో భాగం అవుతారా అని అడిగినప్పుడు నా ఆనందాన్ని మాటల్లో వర్ణించలేను. ఈ సినిమా 4,5 శతాబ్దాల మధ్య జరిగే కథ. అప్పటి పరిస్థితులకు తగినట్లు- వాటిని అర్థం చేసుకుంటూ నటించాలి. అలాగే దీనికోసం గుర్రపు స్వారీ, కత్తి యుద్ధంలలో శిక్షణ పొందడం ఎంతో సరదాగా అనిపించింది. కొన్ని యాక్షన్ సన్నివేశాలు చేశానని రుక్మిణి తెలిపారు. కొన్ని సందర్భాల్లో రిషబ్ శెట్టిని చూసి ఆశ్చర్యపోయినట్లు- తెలిపారు. నటు-డిగా, దర్శకుడిగా ఆయన ప్రతి విషయాన్ని క్షుణంగా పరిశీలిస్తారని ప్రశంసలు కురిపించారు. ఇక తాను ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కాంబోలో రానున్న సినిమా, యశ్ టాక్సిక్ గురించి ఇప్పుడే ఏం చెప్పలేనని అన్నారు. తాను కెరీర్‌లో  ఏ ఆఫర్‌నూ వదులుకోలేనని చెప్పారు.

## ది ప్యారడైజ్ మూవీలో మోహన్‌బాబు

కథానాయకుడు నాని - దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మరోసారి ది ప్యారడైజ్ మూవీలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. 'ది ప్యారడైజ్' అంటూ విభిన్న కథతో రానున్నారు. ఈ సినిమాలో అగ్ర నటుడు మోహన్ బాబు ఉన్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆయన లుక్‌ను రిలీజ్ చేశారు. ఇందులో మోహన్‌బాబు 'శికంజ మాలిక్'గా కనిపించనున్నట్లు తెలుపుతూ పోస్టర్ విడుదల చేశారు. షర్ట్ లేకుండా గన్, కత్తి పట్టుకుని సిగార్ కాలుస్తూ రగ్గడ్ లుక్‌లో మోహన్‌బాబు కనిపిస్తున్నారు. ఆయన పవర్‌ఫుల్ విలన్‌గా నటిస్తున్నట్లు- చిత్రబృందం తెలిపింది. ఇక ఇందులో నాని కూడా ఇప్పటివరకూ చూడని డిఫరెంట్ లుక్‌లో కనిపించనున్న విషయం తెలిసిందే. నాని 'జడల్' పాత్రలో కనిపించనున్నారు. వచ్చే ఏడాది మార్చి 26న ఈ సినిమా ప్రేక్షకులను పలకరించనుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీతోపాటు-... మొత్తం 8 భాషల్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. తిరుగుబాటు-, నాయకత్వంతో పాటు- తల్లీకొడుకుల అనుబంధం కథకు కీలకంగా నిలవనున్నట్లు- ఇప్పటివరకూ విడుదలైన ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతుంది.





## శరవేగంగా లెనిన్ చిత్రీకరణ

### శ్రీలీల ప్లేస్‌లో భాగ్యశ్రీ బోర్సే

అఖిల్ అక్కినేని హీరోగా వస్తున్న చిత్రం లెనిన్. వినరో భాగ్యం విష్ణు కదా ఫేమ్ మురలీ కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంట్టంల్గ÷న్మెంట్స్ బ్యానర్ పై నాగవంశీ నిర్మిస్తున్నారు. ఆ మధ్య రిలీజ్ లెనిన్ గ్లిమ్స్ సినిమాపై ఆడియెన్స్ లో క్యూరియాసిటిని పెంచింది. అలాగే ఈ సినిమాలో హీరోయిన్ గా మొదట శ్రీలీలను తీసుకున్నారు మేకర్స్. కొంత పోర్షన్ షూటింగ్ కూడా చేసారు. కానీ బాలీవుడ్ సినిమా కోసం లెనిన్ కు డేట్స్ ఇవ్వడంలో డిలే చేస్తుండడంతో ఆమెను ఈ సినిమా నుండి తప్పించి ఆ పోర్షన్ ను రీ షూట్ చేసారు మేకర్స్. శ్రీలీలతో కేవలం ఎనిమిది రోజుల షూట్ మాత్రమే చేసారు. ఆమె ప్లేస్ లో భాగ్యశ్రీ బోర్స్ ని అఖిల్ సరసన హీరోయిన్ గా తీసుకున్నారు. భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న ఈ యాక్షన్ డ్రామా ఇప్పటికే 80శాతం షూటింగ్ పూర్తయింది, చివరి షెడ్యూల్ ఈ నెలలో ప్రారంభమవుతుంది. -క్లైమాక్స్ సన్నివేశాలతో పాటు- ప్యాచ్ వర్క్ ను అక్టోబర్ నాటికి ఫినిష్ చేసేలా షెడ్యూల్ ప్లాన్ చేసారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ఏడాది రిలీజ్ చేయాలని భావిస్తున్నారు. వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈ ఏడాది నవంబరు 17న లెనిన్ ను రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నట్టు- తెలుస్తోంది. అందుకు అనుగుణంగానే షూటింగ్ ను జెట్ స్పీడ్ లో చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమాతో ఎలాగైనా హిట్ కొట్టాలని అఖిల్ పట్టుదలగా ఉన్నాడు.